కైఫీయ్యతు అనుమకొండ్క యిందుకు ఆజ్ఞేయం
రెండు పర్వ్యులు వోరంగలుకు ప్రతినామమైన
ఏకశిలానగరం యీరెండు స్థళములయందు
రాజ్యంచేశిన రాజుల వంశావళ్లి వారి వారి
సాధుజరిగిన చర్యలు వివరంగా వ్రాశి వున్నది॥— — .... —.

Restored in 1942-43 from a ms of MacKenzie Collection
No 15-4-5. by Sri K. Seshacharlu Temporary Copyist

కైఫియ్యతు అనుమకొండ యిందుకు ఆగ్నేయం రెండ్లు పరువులు వోరంగల్లు
కు ప్రతి నామమైన ఏకశిలానగరం యొక్క వృత్తాంతము.—

అభినవ జంబూద్వీపమునకు దక్షిణం వారాణసీ శ్రీశైలక్షేత్రమునకు యిరువై యో
జనములు కృష్ణాగోదావరి మధ్యే, కృష్ణానదికి వుత్తరం పదుమూడు యోజనం గోదావరిన
దికి దక్షిణం ఆరు యోజనంబులు గోలుకొండ దుర్గానకు యీశాన్యం తొమ్మిది యోజనంబు
లు తెనుగు దేశంబున పొడెంబ్బాత్రమంబైన మడికొండకు యీశాన్యం కోశద్వయమున
హనుమాద్రి అనే వక్ష పర్వతం కలదు. అందుకు అనుమకొండ అనే సాధారణనామం కలిగిన
ది. అందుకు క్రోశద్వయం యీశాన్యభాగంబున కోటలు కొమ్మలు కొమ్మైన పూంవుతోటలు
బావుల తాటకములు ధనధాన్యసమృద్ధిగానున్ను, తురగసంఘములున్ను, మదగజంబులు
న్ను, మహాప్రకాశమైన మాలున్ను, యుద్ధరంగమందు శత్రువులని బొందిన భటులు ప్రాసాదంబులు
గోపురంబులున్ను, బంగారుతోని వర్గాలమైన కవాటములున్ను, నవరత్నవారిజాల
ములు సుందర మణి భూసుర రాజవైశ్య శూద్రాదులైన వారు సకల వైభవములతో యుక్తులై
నవ వర్ణాశ్రమంబులతో వొప్పబడిన దిన్ని, అచల శివాలయంబులున్ను మునులు శిద్ధు
లు నివాసమైన స్థలము, పైన ప్రాశన హనుమాద్రికి దక్షిణం వక్షదేవ ఘూత సరస తీరము
న ఆగ్నేయంతమున్ను, హనుమాద్రియందున్ను అనేక శిద్ధులు నివాసమైయుండి తప
స్సాధనలచే ముక్తిప్రదులై యుండిరి. ఆ సమయంబున ప్రమథగణాలు పార్వతి
ని చూచిన వారై వేడుకలతో నిట్లనిరి. ఓ పార్వతీ వినవమ్మా మనవి, మున్ను నీవు
దక్షకృతయాగంబున నవమానంబు నొంది కోపంబు దాల్చి దేవుని యొక్క నేత్రాగ్ని
వల్ల భస్మంబై హిమవంతస్త్రీ అయిన మేనక గర్భమందు వుద్భవించి వార
౨. ~~+డా~~లచేత సత్పుత్రుతువులుగా నిదినదిన అభివృద్ధి పొందియున్న అంకలిని సౌందర్య

శాలి అయిన్నట్టి యీశ్వరుణ్ణి కోరినంత్తట యీమె యొక్క మనోభావం తండ్రి అయి
న హిమవంత్తుడు గ్రహించి తనకొమార్తెను యీశ్వరునికి యిచ్చెదనని తనయొక్క కుల
గోత్ర మిత్రబాంధవులకు గోత్రపతుల వివరం. శ్రీకుధరం, మేరు, మలయాచలం, మం
ధ్ధరం, కేతు, మహాధర, క్రౌంచ, గంధమాధన, నీల, ఘన, చక్రవాళ, బంధుర, రోహణ, పర్వ
త, నిషేధ, మాస్తాద్రి, ఉదయాద్రి, కుంభ, సింహ్యా, కూర్మ, గరుడ, వింధ్య, కరి, సహ్యా,
ఋష్య, మాల్య, మొదలైన పర్వతములు హిమకలశాలు నిఖరవుండ్లు ధరించి కామరూపు
లై తమతమ విభవములతో హిమవత్పర్వతానికి చేరిరి. హిమవంత్తుడు వారినందరిని
పూజించి క్షేమంబు అడిగి తమయొక్క కన్యకను మన్మధ ద్వేషి అయిన యీశ్వరు
నికి యిత్తామని నిశ్చయించినాను. అని తనయొక్క మనోభావం తెలియచేసినంత్త
ట వారు అందరు సంతోషయుక్తులై కేవలం హితమైన కార్యంబని యనుకూల వాక్యం
బులాడిరి సుముహూర్తంబున వరుని జూడుటకు వేడుకతో గురుశుక్రులు లాదిగా
గలిగిన ఋషీశ్వరులు యీశ్వరుని వద్దకు బంపుటయు వారు కేవలం వృత్తమైన శకు
నం వర్ణించుకుంటూన్న కైలాసగిరికి యేతెంచి తాంబూలం మొదలైన శుభసూచకవ
స్తువులు యీశ్వరునికి యిచ్చిరి యీవార్త నారద మహామునిగారు యీశ్వరునికి తెల్పినం
త్తట మరియు యీశ్వరుని స్తుతి జేసి పార్వతి అమ్మవారియందు వున్న సలక్షణంబు విన్న
వించగా యీశ్వరుండు సంతోషభరితుండై యానందాన్వితుండై వారలకు ప్రతి ఆద
రణతోకూడా తాంబూలాది దక్షిణంబులొసంగిన తదనంత్తరంబు ~~గా~~ వీరు యీ
శ్వరునిచే సెల్వుపుచ్చుకొని శకునంబ్బులు చూచి సముహూర్తంబు చూచి లగ్నని
శ్చయంబుచే తామనిరాశగా మార్గమున శుభసూచనమైన శకునంబులయిన
వి. అక్కడనుంచి హిమవంత్తానికి జేరి హిమవంతునితో యీవృత్తాంతంబులు సాంతంబుగా

వెరిశించెనంత్రట ఆ హిమవంతుడు సంతోషచిత్తుడై దేవకళలైన స్త్రీలను పిలిచి అంతః
పురమునకు మీరు వేగి పార్వతీదేవిని శృంగారం జాయుమని పంపించినంత్రట వారు శృం
గారించేటందుకు హిమవచ్ఛాద్రు అయినవేమనక సకలాభరణములిచ్చిక స్నేక నుశృంగా
రించి ~~...~~ చి వెంబడిన సఖిలు పార్వతీదేవి యొక్క వుభయపార్శ్వములయందు
న్నుకై వారములుచేస్తూ ముత్యాల పాలకిలోకూర్చుండబెట్టి అక్కడినుంచి సభాస్థా
నకు వచ్చి పల్లకి దిగ్గి అక్కడ ఉన్న మునీశ్వరులకు వందనంచేసి వారల చే ఆశీర్వచనములు
పైకొని ముత్యాల గద్దెపై కూర్చుండబెట్టినంత్రట ఆ మునీశ్వరులు శుభలక్షణంబులు
జూచి పొగడుచుండగా పార్వతి యొక్క అసాధ్యమైన రూపములు మునీశ్వరులు మెచ్చి లో
మిత గినదని నిశ్చయించి సాముద్రిక శాస్త్రంబులు యథా విధిగా వున్నదని జూచి హర్ష
పై యీశ్వరునికిన్ని, పార్వతికిన్ని, చంద్ర తారాబలంబులు ఉత్తమంబుగ గలిగి ఈశ్వర సం
వత్సర కార్తీక శుద్ధగం సోమవారం రాత్రి ధనుర్లగ్నం నాల్గు ఘడియలలో వివాహమును
లందరు హర్షం పొంది లగ్నంబు నిశ్చయంబు గావించి పార్వతిని అప్పుడు ముత్తైదువల
చేసి తాంబూలంబులు సమర్పించిరి। అప్పుడు అంతఃపురంబున -- న్నయి దేప్రాకారంచే
శిరి। అంత్రట హిమవంత్తుడు పార్వతి వివాహమునకు సంతోషం పొంది ఈశ్వరుండు తన
అల్లుడు అవుతున్నాడని సంతోషంచేత మునులకు సాష్టాంగదండప్రణామంబు సమర్పిం
చి మునులున్న దానున్ను యీశ్వరుని వద్దకు కైలాసగిరికి ప్రవేశించి యీశ్వరున్ని నానావిధ
ములచే స్తుతియించి అప్పుడు వివాహవృత్తాంతంబు సాంతంబుగా ఈశ్వరునికి మనవిచే
సి అప్పుడు దేవేంద్రుడుంయాది గాగల దేవతలరంమ్మని పిలువనంపుడు బయునంత్రట
వారలు తమతమ వాహనారూఢులై దంపతులసహితం పరివారములతో కూడా బ్రహ్మవిష్ణు
న్నుబ్రహ్మాది దేవతలు ఆదిగాగల సమస్తదేవతలున్ను, గురు శుక్ర ఆదిగాగల సప్తఋ

ఋషులున్ను, గరుడ గంధర్వాది కింపురుషులు సిద్ధసాధ్యులున్ను, రంభా మేనకా
ది అప్సరసలున్ను, కైలాసమునకు యేగిరి, వామవంత్తుడున్న తనబంధువర్గములతో
కూడా ఈశ్వరుని కొలిచి తన వాతులు మంత్రులు ద్వారకులు, అతులితగతి యొడయీ
శ్వరుని పాదపద్మంబులకు భక్తితో మ్రొక్కి మోదంబున పూజించి వేదఘోషంబుల
తో వినుపించ్చునప్పుడు ఆభరణాది సకల అలంకారములు జేసి ముత్యాల ఛత్రచామ
రులున్న నానా విధంబైన వాద్యఘోషంబులు మ్రోయించ్చిరి. అప్పుడు గురుశుక్రాదు
లు యీదేశము మాహాత్మ్యంబు నిపలికి తెలిపినంత్తట సకలమైనవారున్ను సంతోష
భరితులై స్వాస్తేకంగా ద్వారబాసి వివాహామునకు వచ్చిన పెద్దలకెల్లా కట్నంబు
లు ప్రియంబ్బుతో నొసంగి ఈశ్వరునికిన్ని సకలమైన ఆభరణాదులు సమర్పించి పా
ర్వతిని ఈశ్వరునికి వప్పగించిరి. అది మొదలుగాను యీశ్వరునికి అర్ధనారీశ్వరుండని నా
మము కలిగెను. పార్వతి పద్మాక్షియని నామంబు కలిగి అపుడు పార్వతి పద్మాక్షియ
ని పాలించి మానవులకి దక్షిణాన సిద్ధేశ్వరుని పడమర పర్వత శిఖరమునందు ప
ద్మాక్షియని నామము గావించి ప్రత్యక్షంబై నివాసంబు నాయవలయునని సిద్ధులు
మొదలుగాగల మునులు ప్రార్ధించనంత్తట, పార్వతిన్ని యీశ్వరుడున్ను వరిమనోభీ
ష్టం సంతుష్టి నాయగలందులకు గాను ప్రత్యేకమైనట్టి ప్రాచీన స్థలమున నివాసం
బుచేసిరి గనుక పార్వతి పద్మాక్షరూపం ధరించి యీశ్వరుండు సిద్ధేశ్వరుండని లింగ
రూపంబు దాల్చిరి గనుక ప్రమథగణంబులున్ను భక్తులై భూలోకమున మనుల ప్రార్థ
నచే వృద్ధి నొందిరి. సిద్ధులకు యీశ్వరుడున్ను పార్వతిన్ని ప్రత్యక్షంబైన స్థలమ
గనుక సిద్ధాద్రి మనెడు నామము సార్ధక్యంబు గాగలిగెను. సకల దిక్కులయందు
న్నసేవ్యమై పాపరహితజనులకు నివాస స్థలంబై యీ భూలోకమున మహోప్రశ

పొందియుండెను. — ఈశ్వరుండు హేమమాద్రికి దక్షిణాంశమున తీరమున శిద్ధేశ్వరుడున్ను క్రిందుకుప శమర పర్వతంబైన పద్మాక్షిని పుట్టించి సకల జనులకు యిష్టార్థంబులొసంగి పద్మగర్భకార్యంబులచే స్తుతికొనుచున్న, మోక్షార్థులు పునశ్చరణములు చేస్తూన్ను అనేకమైన వరములు సంపాదించుచున్న ప్రసిద్ధిగా నవతరించెను. ఈప్రకారం శిద్ధులు మునులు ఆరాధిస్తూ వుండిరి. కొన్నికాలం జరిగిన పిమ్మట యీ శిద్ధేశ్వరుని దేవాలయానకు ప్రాగ్భాగమున భద్రేశ్వరుడు యిందుకు దక్షిణం గోపాలస్వామి, యీ పశ్చిమంబు ఉబ్బైర వుండు, శిద్ధేశ్వరుని పశ్చిమాన పద్మాసనయుక్తయైయుండు పద్మాక్షీదేవి యీ వుత్తరంబున రుద్రేశ్వరుండును గంగాదేవుండును, దుర్గశక్తులున్ను, దుర్గంబు చుట్టూ వేష్టితంబై అనేక దేవతా నివాస యోగ్యమైన స్థలమై యుండును. — — —

తదనంతరం రాజు ప్రభుత్వం చేసిన వివరం దిగువ వ్రాసినది॥ — — —

పిమ్మట కొన్ని సంవత్సరములు జరిగిన తరువాత మెరుకదేవరాజు అనే కిరాతకుండు తనకు సమానం యెవ్వరు లేదనుచు శ్రీశైలమలయందు నివాసుండై కేవలం శూరుడుగా యుండి అక్కడ నుంచి అరణ్యప్రదేశమున సంచరిస్తూ తన మొక్క చారులున్నూ తానున్నూ పైన వ్రాసిన హేమమాద్రికి వేష్టితంబైన అరణ్యమున నివాసుండై హేమమాద్రిని వేగిరి తనకు యాధారముగా అచ్చట జేరి అక్కడ దేవతులవల్ల నిర్మాణంబైన యున్న శిద్ధేశపద్మాక్షి ఆదిగాగల దేవతులను సేవించి యీ మెరుక దేవరాజు కొంచెపాటి గ్రామం శిద్ధేశ్వరుని ఆశ్రమం వద్ద యేర్పరచెను. ఇతనికి కొండడున్ను, అనముడు అనేవారు, వారిలో అనముడు అనేవానికి మెరుకదేవరాజు హేమమాద్రి పర్వతము యాధరవు చేసుకొని వుండ్ని పుత్రుడు గలిగె గనుక అతనికి అనుమడు అనే నామం గావించె గనుక అతడు హేమమాద్రికి కొంచెపాటి దుర్గమున్ను యేర్పరచి గ్రామమున్ను విస్త

చేశ. తాను అక్కడ రాజధానిగా చేసుకొని వుండెను గనుక గ్రామానికి అనుమకొండ్ల అ
నే ప్రభిధానం కలిగినది. కొండడు అనే వాడు అనుమకొండకు దక్షిణాన నాల్గు పర్వులం
కొండపర్తి అనే గ్రామం తన పేర కట్టించెను. సాగడు గాంగేయుడు అనే వారు వీరు నల్లూరు
వెన్నగల్లు నూటయిరువయ్యారు సంవత్సరములు అనుమకొండ్లలో యుండి రాజ్యం
పాలిస్తూ వుండిరి. — ఆ కాలమునందు కొందరు జైనులు యీస్థలమును చేరి
పద్మావతి యున్న కొండపైన కొన్ని జైనప్రతిమలు పార్శ్వనాథ మొదలైన శిలా విగ్రహా
ములు కొండ గుంటకి దిగువ ఆ దేవి ఆలయమందున్న జైన సంబంధమైన ప్రతి
మలు చేయించి ఆ దేవిన్ని జైనసంబంధంగా భావించి హనుమాద్రిలోనున్న కొన్ని జైనప్ర
తిమలు దిగువ జైనులు ప్రబలించి జైనస్థళమై వుండెను. — — — —

అప్పుడు శ్రీమద్బ్రోమరసు అనే రాజు శాలివాహన శకం గతం నూటయెనభై నంద
న సంవత్సర మాఘ మాస బృహస్పతి వారము నవఖ శిలాశాసనం అనుమకొండ్లలోని
తాబుఖాను అనే తురకవాని యింట్లో లోగడ హనుమంతుని దేవళం వుండగా అక్క
డ వఖ నల్లరాతి శాసనం వుండినది. అది తురకవాడు ఆ గుడి తన యింటిలో చేర్చి గోడ
పెట్టినాడు. ఆ రాతికి నాల్గు వైపుల నున్న అక్షరాలు వున్నవి. ఆ గోడ పగలకొట్టి వేసేనంటే
ఆ తురకవాడు కజ్జాకు వచ్చేవాడు గనుక వఖవైపున అక్షరాలు మాత్రం వ్రాశినాము. అం
దులో వుండేది. — స్వస్తి శకనృపకాలాతీత సంవత్సరశతంగదిశె న్నూరయుంభత్తెనేయ
నందన సంవత్సర మాఘ బృహస్పతి వార శ్రీపృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమే
శ్వర పరమభట్టారక పాదపద్మోపజీవి సేవితలబ్ధ సమధిగత పంచమహాశబ్ద మ
హాసామంతాధిపతి సత్యాశ్రయ శ్రీమద్బ్రోమరస సర్వగుణాజన సత్యాంయ వూనసర్వ
సారతి చతుస మంత్రశ్రేయ సకల భువవిఖ్యాత కీర్తి శ్రీమదనమకొండ్ల

మూసద పంచమీ యుమాది త్సవారం॥ — ఇంత్తే వఖపై పునర్వ్రాశివున్నదిగనుక ఇం
6 దులో వ్రాశియున్న శ్రీమత్సమరసు అనే రాజు ~~అనే~~ పైన వ్రాశిన యరుకదేవరాజుగా
రి వంశంగా అగపడవేదూ ఇతడు వారిన్ని మించినరాజు గావుండును. ఇప్పుడు జైలున
సంమంధం రాజుగా వుండునోవేమో ఆశాసనం సొంతంగా చూడటానకు సందర్భంకా
లేదుగనుక విశిదంగా తెలిశినదికాదు. ఇషువంటి అక్షరాల శాసనం అనుమకొండ
కు దక్షిణం నాల్గు పర్వులు, కొంత్తపల్లే అనే గ్రామం చెర్వులో గుంటకి శాసనం వ్రాశివున్న
ది. అయితే అందులో రాజు పేరున్ను, చేశినధర్మమున్ను తెలిశినది కాదు.

(౨) తదనంతరం మరికొన్ని దిన[illegible]ంబులకు పశ్చావ తావత్ప్రసాదంబుచేత
కాకతిరాజులు పూనప్పైభవంబున ఏకశిలానగరంబునే పట్టణంబ్బుగట్టించి పెకున్నా
వాసంబ్బుచేశికోటలుకట్టించి రాజ్యాభివృద్ధి అయినదని న్ని. ఫైలూరసంగ్రామంబుచే
శినదిన్ని ప్రతాపరుద్రునిచర్యయున్ను. అనుక్రమంబుగా కింద వంశావళి వ్రాశినాము. శ్రీ
మహావిష్ణువుయొక్క నాభీకమలముయందు బ్రహ్మ జనించెను. యతనికి అత్రి జనియి
చెను. ఆ అత్రియొక్క నేత్రంబునందు చంద్రుడుదయించెను, ఇతడ్ని ఈశ్వరు
డు తనజటయందు ధరియించి నందువలన ఈశ్వరునికి చంద్రమౌళి అనే నామం కలి
గినది. ఇతనికి బుధుండు జనియించినవర్తమానం చెరియుండె. ఇతనికి పురూరవ
వుడని భూపాలుడు జనియించె. భూమి పాలిస్తూ వుండె. (ఇతని వంశంబున అధిక వి
ఖ్యాతులున్ను, వారియొక్క కీర్తి దిగంతములయందున్ను, సత్యవంతులున్ని, పరాక్ర
మసాహసవంతులున్ని) ఇతని వంశంబున నహుషుండుదయించె. ఈ వంశంబు
న భరతుండు జన్మించె. ఈ వంశంబున అధిక విఖ్యాతులున్ను, వారియొక్క కీర్తి దిగం
తములయందున్ను, సత్యవంతులున్ని, పరాక్రమసాహసవంతులున్ని, వారికి

కేవలం పాండవభక్తులున్ను, వారికి బాంధవులున్ను, రాజ్యానికి అధిపతులై వుండిరి. ధర్మరాజు, భీముడు, అర్జునుడు, సహదేవుడు, నకులుడు, వీరు పంచపాండవులు జనియించి రాజసూయాగంబు చేసి, పెక్కు వాజపేయక్రతువులున్ను జేసి సతతము ధర్మము సాధించి కౌరవుల సంహరించి ధర్మరాజు పట్టాభిషిక్తుండై ధర్మమార్గమున రాజ్యంబు పాలిస్తూ వుండెను. ఇతని తమ్ముండైన అర్జునునకు అభిమన్యుడు జనియించెను. ఇతడు తండ్రికన్నా అధిక పరాక్రమంబు జేసె. ఇతనికి పరీక్షిత్తు జనియించి బహు ధర్మంబు సాధించి శ్రీరాములవలెనే త్రేతాయుగ ధర్మంబు సాధించి సర్వదక్షిణ దేహంబు చాలించెను. ఇతనికి జనమేజయుండు గలిగి తండ్రికి తక్షకునిచే దేహంబు చాలించినందున సర్పయాగంబు జేసి అనేక ధర్మాలున్ను జేసి, పురాణశ్రవణంబులున్ను చేసెను. ఇతనికి శతానీకుండు జనియించె. ఇతనికి అశ్వమేధదత్త, ఇతనికి క్షేమకాంతుండు జనియించి తన రాజ్యమంతయు మూడు పాలు జేసి అందులో వకపాలు బ్రాహ్మణులకు దత్తంజేసి వకపాలు సైన్యానికిన్ని, వకపాలు భండారానకున్ను ఈ ప్రకారం జేసి రాజ్యంబు యేలుతూ వుండెను. ఇతనికి విజయార్కుడును సోమేంద్రుడును ఇద్దరు కొమాళ్లు జనియించిరి. ఇందులో విజయార్కునికి విష్ణువర్ధనుండని కలిగెను. సోమేంద్రునికి వృత్తుంగభుజుడని జనియించి రణరంగమునందు సమర్థుడు గనుక రణోత్తుంగభుజుండని నామము గలిగెను. వీరు యిద్దరు దేశ విభాగం చేసుకొని గోదావరి వద్ద ధర్మపురి అనే స్థలానకు విష్ణువర్ధనుండు చేరి గోదావరీనదికి దక్షిణం వకపురంబు గట్టి రాజుల జయించి తాను రాజరాజు అనిపించుకొని నన్నూరు పుర దుర్గములు సాధించి తన పేర గద్యపద్యంబులు అందెను.

విష్ణువర్ధనునకు నందుడనే రాజు కలిగెను, ఇతడు బహుసుందరశాలి...

కేవలం జనులకు ఆనంద్దముగా జరిగిస్తూ వచ్చేవాడు। ఇతని చరిత్రంబులు అనేకంబు
లుగలవు. అందులో నందగిరి అనేది బహుచక్కని పురంబు కట్టించి అందున వాసిస్తు
మమందు వత్రుజూపై నబ్రాంహ్మణ మొదలైన సవిలిపి యితని సహచర్యుండైనకేవలంత
జంగలిగినవాడై నసూరంయాదిత్యుడనే ప్రధాని సంద్దుని రాజనీతులు తెల్పుచుండె
నందుడు భుజబలశౌర్యుండై వుండె. నందుని భార్య భానుమతీదేవి నందుండు తనప్ర
ధాని అయిన దండసబవనాయకునికి రాజ్యభారంబు వొప్పగించి అకడనుంచి నం
దుండు శ్రీశైలమునకు బోయి శ్రీమల్లికార్జునలింగమునకున్ను భ్రమరాంబకు
స్నసాంష్టంబుగా గొలిచి అచ్చట సిద్ధోపదేశంబుచే వశబిలమున ప్రవేశించి వంత్తట
అచ్చట వఖ యోగిని కనుగొనిన ఆయోగి నియితని ధైర్యంబు నకు మెచ్చి యితనికి
ఖడ్గ ఖేటకంబులు తగిన యోగభాగ్యాలున్ను, యిచ్చినంత్తల్లో నందుండు ఆయోగ పాదము
లచే జనార్దనస్వామిని దర్శించినంత్తల్లో ఆస్వామి ~~యుందు~~ యునందున్ను పోరాద
ని నిల్పినంత్తే స్వామియు స్త్రీంహ్స్వరూపంబు దాల్చి దుమావాతని లవనందుండు
చదరక నిల్చినంతల్లో, ఆ జనార్దనస్వామియు నందున్ని జూరబిలచి శస్త్రములు యిచ్చి
నీవు మనుది హొమ్మని శలవుయియ్యగాను నందుండు ఆబిలముపెడలి కాంచీపురంబున
కే తెంచి చోళేంద్రుని కామాత్ధెను నందుడు పాణిగ్రహంబు అకడజేసి అకడనుంచి
సేతుకేగి రామేశ్వరుల్ని సేవించి ధనుష్కోటి స్నానంబుజేసి అనేక సేనాయుక్తంబు
గా నందగిరి పురమునకు జేరి ఆనందమున ఏమేలు తూం వుండెను।

నందునికి విజయపాలుండనే పుత్రుడు గలిగి యధావిధిగా రాజ్యంబు ఏమేలుచుండె।

విజయపాలునికి హోమదేవరాజు అనే పుత్రుడు జనియించె అతడు
యసమాన్యుడై కేవలంపరాక్రమంగలిగినవాడై బలభీమపరాక్రమంబు గలిగి

కందాళమనే పట్ణానికి రాజు అయి వైభవముతో దేవబ్రాంహ్మణా పూజలు నిరం
తరం సావకాశంగా జేశి పత్రసంభుతనిపించుకొని వుభయగోదావరియందువుండే
ద్విజులకు శిష ఏహాను వేలనంమ్నూరు ౧౧౪౦ అగ్రహారంబులు సర్వ వరంబుగాయిచ్చి
అనేక వ్రతములున్ను, దేవతోత్సవములున్ను సాగించి, అతి ముదంబునయిచ్చి తన
యొక్క సైన్యానకు ఇచర్లు గానుపర వాసంబు తిర్గుతూ వుండును. మూండువేలరూ
రు ౩౧౦౦ ఆవు మంద్దలు మంత్రకూటప్రదేశమున నున్న భద్రాచలం ఆదిగా గోదా
వరీతీరములను మంద్దలు వేయించి మంద్దల మీద కొంద్దరు అధికారులు వుండెటు
ట్లుగా నిర్ణయించి వుండగా నంత్తట కటక వల్లభుండు బారులచే మంద్దలు మేశేదియ
రుక గాయగా కటక వల్లభుండు సేనా సమేతంబుగా యేతెంచి వచ్చి మంద్దలు
ను దోలుకొని పొయ్యేటప్పుడు అక్కడ మందల మీద నున్న అధికారులు కొంత్తపో
రాడి వారియొక్క ఘోర బాణములచే నిల్వలేక చిందరవందర అయి హతశేషులం
దరు కంధారంబునకు వచ్చి అక్కడి వృత్తాంతంబులు కథలుగా చెప్పినంతల్లో సోమదే
వరాజు యీమాటలు విని శదివయశిపడుచు కేవలం అశ్వపరంతో కరిఘటా, పాయ
కాలుబలంబులున్ను. నాయకులతో నడచి కటకం పైనెత్తిపోయి ఆకోటకుము
ట్టడివేశి. ఆరు నెలలు యుద్ధంబు జేశి పోరిరి. అప్పుడు బల్లహుని సేనలు వెరచి
బల్లహుని మరువు జొచ్చిరి. అప్పుడు బల్లహుండు సోమదేవరాజుపై అనేక బాణా
లతో యుక్తమైన సేనలు బరిపినంత్తట అఘోర యుద్ధంబై రౌతులున్ను గజం
బులున్ను, భటులున్ను, అనేక సేనలు హతమైరి. సోమదేవరాజు తిర్గి కంధారంబు
చేరితే బల్లహుండు వెంబడిగానే వచ్చినంత్తలో సోమదేవరాజున్ను అతనితో
ఘోరయుద్ధం జేశి అనేకమంది హతమైనందున బల్లహుని బలము హెశ్వేక, కట

కంబునకుం ... జేరిరి. ఈప్రకారంతెలిసి మదిమాలుర్ పోరాటి పంపున్నబల్లవాండు దండువెడలి కదనంబునకు కాలుద్రావ్వచు భటుల సముదాయములుంన్ను, మదమైవుండేటి గజములచే మర్దించి లోకులవేవిననితమైత్తివచ్చి అఘోరయుద్ధంబుజేసి గజముల -- త మర్దించినంత్రట సోమదేవరాజు ఆరిగి కంధారంబునకుంజేరి తనప్రధాని మొదలైన సామాదికులతో గూడి రమించి కంధారపురము విడిచి తనకుహితులైన మంత్రులున్ను, పురోహితులున్ను, హితమతులు, సామంతహితులు, మొదలయిన వారిని పిలిచి నేను అనేకవిధములుగా పోరినాను, ఇప్పుడు మిమ్ములనోలింగునకాదా తెను అని యుద్ధంబువారనదేమి [illegible]ము, ఇందుకు మీ మానసమున వుండేతాత్పర్యం తెలియ నాయవలెనది. అని నాకు సంతానంబులేదు. ముందర రాజ్యంబుబల్లవుని పాలు అవుతున్నది అనియరుక నాయగా ఆ కంధారంబున వున్న జనులు రాజుతో మనవిచేస్తున్నారు. ఓ రాజా వస్తువాహనదేవులుంన్ను, బలంబులచేనున్ను, ప్రబలమైన శత్రువును జయించ్చేది దైవవరంబు బ్రాంహ్మ -- అంధ్దే సాధనంబులు వ్రతంబులు, ప్రయత్నం నాయవలెనని నంత్రట రాజు ద్విజవరులబిలిచి తనకు పుత్రులుగల్గడానకు యేక్రతువులు నాయవలెనని ~~చెప్పినంతలో అదేప్రకారం~~ వి[illegible] వించితే, ఆద్విజవరులు పుత్రకామేష్టియాగంబు నాయవలెనని చెప్పినంత్రలో అదేప్రకారం పుత్రకామేష్టియాగమునకు ఋత్విక్కులబిలిచి యాగంబునకు ప్రారంభించి, సోమదేవరాజు సోమయాజి గను, సోమదేవరాజు భార్యఅయిన శిరియాలదేవి సోమదవిగాను దీక్షగాజేసి దివ్యమంత్రములచే యాగంబు సంపూర్ణంబుగాజేసి హవిర్భాగశేషంబు మంత్రవిశేషంబుగా సోమదేవరాజుభార్య యైన శిరియాలదేవికిం తెప్పించ్చేసి పురోహితులు ఆశీర్వదించిరి. అంత్రట సోమదేవరాజు నార్యులు [illegible]న్ను, బ్రహ్మ[illegible]

సభలకెళ్లను, వింత్రవస్త్రములున్ను, వివిధభూషణములున్ను, సమర్పించి, ఆ ద్విజ
వరులు ఆదివైక్రాని తమతమనివాసములకుం జనిరి। సోమదేవరాజుయొక్క భార్య
అయినశరింయాలదేవికి గర్భోసేమాదిక్రియలనేమంబ్బుగాజేశిరి। —— —— —

అచ్చటకటక వల్లభుడు సోమదేవరాజు తన శత్రుసంహారంకొఱకు పుత్ర
శుకలగవలెనని పుత్రకామేష్టిక్రతువుజేశినాడనేవార్తచారులచేవినియిందువల్ల
మనకు వుపద్రవంకల్గునని యీ అర్థమును తన బంధువరులను, తన బుధవరులను,
తనయమాత్యుల ధారలనుంన్నరావించి కార్యంబూహించి, సోమదేవరాజు తనభా
ర్యలతో కూడంగాపట్టితేవలెను. లేదా అతని భార్యనైనా తెచ్చిచంపవలెనని వుద్దేశించి
తనదళవర్తోమముల్ గూర్చిప్రస్థానభేరి వేయించి గజ ఘోటకాంయపదాతి వర్గ
ములతోకటక వల్లభుండు వెడలిన సైన్యంబులసంఖ్య॥ — — —— — .

౮౦౦౦. గజంబ్బులు ఎనిమిదివేలు_౧౨౦౦౦ ఉత్తమాశ్వంబులు పండ్రెండువేలు,
౧౨౦౦౦ శ్రేష్ఠమైన పదాతివర్గంబులు పృష్ఠభాగంబున పండ్రెండువేలు— —

ఈప్రకారంవెడలి కందారసామీప్యమున దిగిరి। అంత్ర సోమదేవరాజుయీ
వృత్తాంతంబువిని సంతోషచిత్తుండై, తన హయంబ్బులున్ను, గజంబులున్ను, భట
ులు మొదలైన వారినరావించి యుద్ధంబుజేశేకొరకు భటపటాభర్టబులు భూ
భాగం వాటి తోశాగా కటక వల్లభుడు తనబలము సోమదేవరాజుయొక్క సైన్యా
న్నికష్టగానికలశకంబారంబున ధారలు, రాజులు, వుంద్దరబోవియ్యక వుంద్ధ
రగూడబత్తిసాంయుధాలతో మర్దించి సోమదేవరాజుకు ఆనందంబు హొందించి
రి। భటులు పాగడ సోమదేవరాజు శస్త్రాలతో వామదక్షిణాభాగమున వరుస
గాపట్టి, ధనస్సుయెక్కుబెట్టి, యుద్ధంతకోపంబున శస్త్రాస్త్రములు గుప్పుటయు కాం

దరువెరచిరి. కొందరు పారిరి. కొందరు గొందులకు తికిరి. భటుల తలలు రాలెను. గజ
ములు ఘీంకారములు -- అయిపోయె కొందరు కొతులు పారిరి. కొందరు రాలిరి. ఈప్రకా
రం --- రాజుయుద్ధంబు చేసినంత్రట కటకవల్లభుండు కనిశి యితని యుద్ధాన
కు మెచ్చి తన మొక్క గజఘటలతో రాచ ట్టివుట్టి, గజబిజి గా త్రొక్కి యా గజ
ములను సోమదేవరాజు సంహరిస్తూ వెంటనెలలుయుద్ధంబు మానక జేసి ఆ గజ
యుద్ధంబులో సోమదేవరాజు వీరస్వర్గం నకు జేరెను. అంత్తట సోమదేవరాజు గారి
భటులు మొదలైన వారు తమ రాజు పోయినాడు. చంద్రుడు లేని రాత్రి వలెనే భూపతి
లేని సైన్యమని వారున్న పౌరుషంబ్బు గలవారు గనుక నిచ్చి వక్షమాసంబులె స్పర్యాయు
ద్ధంబు చేసి అయిదు వేల గజంబులు, మూడు వేల పదాతివర్గంబులం చంపితుదకు
రాపకు వేనందున నున్న, తమ రాజు లేదు గనుక నున్న, సోమదేవరాజు భార్య గర్భిని
గా వున్నది. ఆయమ గర్భమందుండు శ్రేష్ఠమైన పుత్రుడు గల్గనని తలంచి ఆయమను
కందారంబున వుంచరాదని విచారించి గానున అంత్త అంతఃపురంబు. ఆ సోమదేవరా
జు యుద్ధమందు వీరస్వర్గము నకు పొందిన వార్త భార్య అయిన శిరియాలదేవి విని
సంతాపంబును పొంది చాలా దుఃఖించి కొంత్తసేపటికి మనసున స్థిరుసించి, మహారాజ
వర్యా. మహారాజతేజా, మహారాజపూజితా, అపమానవరా, అని విలపించి నాత్రిదిన
ములు మాటయిరువది విప్రవరులకు వస్తువాహనంబులు గట్టి వారలతో గూడి తనమొ
క్క వైభవంబులు విడిచి గర్భమందున్న అర్భకుని కాచేకొరకు చాలా దుః
ఖించి పురము వెడలెను. అప్పుడి జనులున్న చాలా దుఃఖించిరి. అంత్త శిరియాలదేవి
తన దుఃఖంబు మాని అనుమకొండకు పోగా అచట మొరుకదేవరాజు వంశకుడైనా
రుకదేవరాజు అకరుదరాజ్యంబు సేయుగా అతనికి మొర పెట్టుండ వచ్చినా వమని

పించగాను అతడు మీరు యిక్కడ వుండదంతగదని చెప్పెను। అప్పుడు శారియాలదేవి
అనినది శరణాగతం అంటే నన్ను వుపేక్షించ న్యాయమాయని తనవారితోరహ
స్యముగ. అనుమకొండలో బ్రాంహ్మణోత్తముండున్ను, వేదపాఠకుండున్ను, పావన
సుజనుండున్ను, అయిన మాధవశర్మ అనే శ్రేష్ఠ బ్రాంహ్మణుని వద్దకుం బోయి దండప్ర
ణామంబు జేశి దేవకంగారమునకు కర్తే అయిన వానిసతిని, నన్ను రక్షించేటం
దుకు మీరు కర్తలు అనిన్ని మీరు అర్యులు, లోకోపకార్యులున్ను, ధీర్యులున్ను.
పదవాక్యశౌర్యులున్ను, ధైర్యులున్ను, సత్యపావర్యులున్ను, వివంతకవర్యులున్ను, ష
ట్కర్మనిరతులున్ను, సత్యధురంధరులున్ను, శాస్త్రజ్ఞానపరులున్ను అనిస్తుతిశేయగా ఆ
మాధవశర్మ ఆమెను వీక్షించి గర్భిని రోమే... చి ఆమె యొక్క వృత్తాంతమును వి
విని దండముప మర్పించి, పతియున్న స్త్రీని తమైత్రి కడు దయారసంబు తోచి నన్ను సి
ద్ధేశ్వరుండు రక్షించు గాక, యనిద్దిలాంబు పలికె. ఆమెను తన గృహంబులో వుంచెను.
అప్పుడు సభవారులందరు వచ్చి ఆయమెకు అభయంబిచ్చి మరి అంట్లూవున్నారు. ఈ
స్త్రీయందల అసత్యంబు పలికితే దోషంబు లేదు. ఇందుకు దృష్టాంతంబు పద్యంబు—.
" వారి బాహ్యలమెదవై వాహమునందుండు, కోరి భీతుల ప్రాణకాలవేళ, విత్తభం
గమపుడు గోవును పట్టియప్పుడు అంగ్లిక్రీతమగాదె భంగవదనములు — —
ఈప్రకారం చెప్పి వున్నది గమక శంకించక మనస్సుయని శంకరభాట్లు, భైర
వేంద్రు, లుపన సింహ్యపరవాది కామదేవుండు, విదితాష్టభాషాకవిత్వప్రవీణగో
పాలసామవేదులను వీరు ఆదిగాగల విప్రపుంగవులు వీరులు జెప్పగా శారియా
లదేవిని మాధవశర్మ గుప్తంగా తనయింట్లో వుంచుకొని ఆయమను సంరక్ష
ణ చేస్తూ వుండెను। అంత్యకంధారంబున వున్న సామంతులందరు దుఃఖించక

కటక వల్లభుని తోఁ పోరాడలేక కంధారంబు విడిచి విదేశగతుండై తిరిగె. కటక వల్లభుండు సం
తసంబున తన పంతంబు సాగెనని కంధారంబున యుద్ధ ప్రముఖులవే చిపోయిరి
ని కంధారంబు జొచ్చి కొల్ల యిల్లు యిల్లు సందు సందు వెతకి సకల మున్నుఁజూచి
కోటలు ద్రవ్యకోశాలు మొదలు వెరిచి మేటి అయిన అంతఃపురంబులు వెతకి మే
డలు విహరించి పొదలు ముళ్లు బూడద యకడనున్న శరియాలుదేవి ఆనవాలు అగుపడ
కయుండినందున గూఢ గాండ్లందరు గూఢ అగే వి బాదలు దిగ్భ్యగా అనుమకొండకు
పోయిన బాదలు బల్లవునికి చెప్పినంత్రట బల్లవుడు తన మంత్రులు న్నుసే
నా సవేశ తుంత్ర అనుమకొండకు ముట్టడి చేసినంత్రట, అనుమకొండలోయున్న
యొరుకదేవరాజు తన అశ్వగజపదాతి వర్గంబులను సిద్ధంబు చేసి కోటకు యూవ
లయూవలకలవంబు తిగ్గదానకు తనసాన్నిధ్యంబు తానున్న బంధులకు వానికూం
చుకొని తను విచారంబుజేసి శరియాలదేవి కైచేసిన కృత్యములవల్ల బల్లవుడు
ఇక్కడినుంచి, ఇక్కడికి యెత్తివచ్చినాడు గనుక బలవద్విరోధంబు ప్రాప్తంబు
గాదు, ఇదిగాక ప్రత్యక్ష నరకంబు మాకు ప్రాప్తించును. ఇది - బని యొరుకరా
జు తోఁ వారి మంత్రులు మొదలుగాగల సామంత వర్గాలు చెప్పిరి. అంత్రట కటక బల్ల
వుని మంత్రులు యొరుకదేవరాజు తోఁ యిట్లనిరి. కంధారంరాజు యొక్కదేవి వీరికద
న్నది గనుక కటక వల్లవుడు మీ మీద శరియాలదేవి నిమిత్తం యెత్తివచ్చినాడు గను
క త్వరగా అయమను వప్పించుమని వేగా కప్పివుంచితే నీకు యీ నష్టమాదంబు సంభ
వించును. నీవు కంధార వాతఁ వెరుసుదురు గనుక నీ క్షేమంబు కోరవలసినది. సమ
రసంవేకన దుచుకునేది నీకు క్షేమంబు గాదు. అని రాయబారం పంపించినంత్ర
ట యొరుకదేవరాజు వారికి ప్రత్యుత్తరంబు యిస్తూవున్నాడు. శరియాలదేవి [illegible]

యనుమకొండలో వుండినట్లు అయితే మీరు శీఘ్రమే వెద్కుకోవలసినది. ఆయుధపాలు
వైమించున్న నపోనియ్యము, గనుక మీరు నిరాయుధులై మీకు కావలసిన స్థలమున అనే
క విధములుగా వెతుకోవలసినది. మీరు ఒకరి పోకడకు నిరాక్షేపంగా నలవుయి
స్తూ వున్నాము. అని విన్ని వారు అనుమకొండలో సరియైనటేని వుండినా వేమలత్తగా
దివేదని చెప్పిన కటుకవల్లవాని వారు అన్ని వాతలు అనిన్ని. కటుకవల్లవాని లోక
ధలుగాప విస్తారం స్వతపర్తినంత్వటకటక వల్లవుండు వారి వాతలు విని తాను విస్తి
తుండె గ్రపించి వనాగ్రవంబుల వారి వారి యిండ్లకు యాం యూ వర్ణముల స్త్రీపు
రుషులున్ను బ్రాంహ్మణాయిండ్లకున్ను బ్రాంహ్మణస్త్రీలను బ్రాంహ్మణులను రక
ప్పించి వారికి శరియాలదేవి నిపరిశోధించేయడలవేర్ప వాప్పగా జెప్పమీ
రుకప్పిపుచ్చక వుండినట్లు అయితే మీకు ఘనముగా బహుమానములు శాయడ
మవును. అని పంపించినంత్వటు వారు అందరు సమేతాదినములు అనుమకొండ
పురంబున అంగడి వీధుల సంగతి యిండ్లు చక్కగా పరిశోధించి మారుదప్పటి
యిండ్లలో వర్తైసాలలను వాగవాడల వేశ్యావాడల పురముల వీధుల ఆడాడ
పెమరాంపెదక సాధుల బాధులనున్ను వచ్చేచోటక మరి మరి వచ్చుపోవుచు
వరుసలో నిట్లు తిరిగి యింటికి పోతూ వస్తూ మరి తిర్గి తిర్గిరాగా కటకవల్లవు
డు శరియాలదేవిని తెచ్చిన వారికి వారి కోరికెలు గుప్పంగా వర్ణ ధనములు, వాహనము
లు, గజములు, వగ వస్తుభూషణములు, యిత్తును అని చెప్పినంత్వటు మరియు బ్ర
హ్మక్షత్రియు - లాదిగను పోయి యడనే అందులో పక్షి ధూంతుడు మాధవశ
ర్మ నిగ్రహాం ప్రవేశించి సాధించి సుందరమైన రాజపత్నిని జూచిన వాడై -
ఆ మెహె ఒకర తేజంబున్ను, ఆ సల్లాపములు గారత, పిరుదులు, నడక జ

మరి నీలి తీవలె కుంతలంబుల తళుకు మోము చక్రవాకంబుల వంటి కుచంబులు అరటి
కంభముల బోలు తొడలు, హంసయానంబులున్ను, దా ద్దొప్పున్న, ఆమె యొక్క గమ
నము హంసద్వయముల బోలియున్న, అన్ని విధముల హాస్యపలుకులున్న, ఇటువంటి హావ
భావములతో యుక్తమైనదియామె రాజపత్నియని నిశ్చయించియామె శరీరాలదివసి
ద్ధమని మాధవశర్మ అను బ్రాహ్మణుతో మా బిడ్డ మాకిది ప్పుడు మాధవశర్మ యా
మెను బోనిమ్మకయిది నా పుత్రి మా అల్లుడు వారకాశికి పోతూ యీమెను యిక్కడ
ఉంచి పోయినాడని ఆ వచ్చినవాడున్ను మరి వారి వారున్ను కూడి యీ బ్రాహ్మణునికి
బాధ గాచె ప్రతి సాధ్యంబు గాదని యిందరు కూడి యీమె యొక్క హావభావంబులు.
రాజపత్ని నిశ్చయంబని రాజ వారికి యీ లాగంటె సౌందర్యమున్న లక్షణాలున్న దెప్ప
దని ఆమెను తీసుకొని యింతరుక దేవరాజు వద్దకి తీసుకొని [illegible] అనుమకొండలో వున్న
విప్రసభవారులందరు వచ్చి యింతాలదేవికి అభయంబు యిచ్చి మాధవశర్మయిం
టికి బంపి అందరు కూడి మీరు బ్రాహ్మణోత్తములను విరూరుపట్టుకొని హింసెదిశల
తె అన్యాయమైతె నింద్యులు అదుతారు. ఈలాగంటి రాజెంద్ర శరము [illegible] తెం
చవలెను. మా పుత్రి సుందరి గాయున్నదాన్ని కొంచుపోవలెనని దష్టవారిని సౌంద్ర్యం
బుజ సత్తులో అనేకమైన వారికి గలదు, సుందరి గాయున్న మా పుత్రిని తీసుకొని హింస్ప
ప్రయత్నంబు జేసినవారు దుర్గతులను హొందుదురు. అనగా రాజు వినీ మూర్చ చెప్పు
చున్నాడు. ఈమె రాజపత్నియని వారు ప్పుట్టిగా వాదుతున్నారు. అంగ్లాలకు చూస్తే
రాజస్త్రీ యొక్క చిహ్నలు అగుపడుతున్నది. అని దంత్యలయా విప్రవరులు రోషంబు
హొంది శౌర్యముతో గూడిన మనస్సు గలవారై రాజు తో యీ మాటలు మీకు వింతు
వైతో చూచినది అయితే మా యొక్క మానసంభేమ వృద్ధత్వమైపోయిందే దక్షిణ వివలశను,

అత్యంత శ్రేష్ఠమైన వారలు అయిన పృథు క్షత్రియ బ్రాహ్మణాకులము అత్రకులము గనుక
యీ అపకీర్తి కల్గుతున్నది గనుక దీనికై అందరము ముక్తినిచెందుదుము. ఇందుకోసం
దేహాం వేదనిరా విప్రులు అందరున్ను మీ యొక్కరి తో ఇపుడు గాత్రి లోకం వ్యాపించే
లాగున వాడేమని తాము అందరు చేతులు పెచ్చుకొని చేతులపై మరి యేమి యని
తలు వేక తాము న్ను, తమ సతులున్ను, పుత్రులు, మిత్రులు, బంధువర్గాలతో కూడా
సతీక అయిష్ప్రాణంబ్బులు యిత్తుమని సత్యంబు చేతుమని వారి యొక్క వాత్సలుకట్టు
కొడా ముట్టబల వారంద్దు వచ్చినాడు గనుక వాని వంశంబులు, వాని పుత్రులున్ను, వానిసా
మ్రాజ్యంబు వడి గూలి పోయ్యెనని శపియింప నుద్దేశించిరి. వారి యొక్క వృత్తాంతం
బు వల్ల వాయని మంత్రి విని గడగడ వణకుచు వడవడ వేక అతి భీతాత్ముడై అంది విప్రు
ల గూర్చి యాలయా మీ కెంత్త సాహసంబు మీకు యిష్టంబు అయినట్లు మీ చిత్తా
నరీతి లాగున వున్నదా ఆ లాగున నే దరిపించ్చమని శ్రేష్ఠులైన మందవమర్యనిమ
ఏమిటి యీ ధాత్రి లో కలరే, యని యంచి రాజ కాంత్ర యని యేము వృథా కష్టజేసితి
మి. ఇప్పుడు మీ పంతంబు చెల్లెను, మీరు సంతోషంబున వుండవలసినది. అయితే మీ
కు వక పరీక్ష వున్నది. స్వామి శిద్దేశువారి సమ్ముఖంబ్బున బాయ్యనిన విప్రులు
మీ మానసంబు యేమి యని ప్రశ్న చేసినంత్తట వల్లవాయని మంత్రులందరు గూడి శిద్ధే
శునిన గరిలో మీరు బాలింత ఆమె చేత భుజి యింపవలసినది. ఈ చిన్నదాన్ని వధి
యింప పెద్దల సిద్ధాంతంబు లేదు. మీకో మాత్రే అయినది సిద్ధాంతంబైతే మరి యేమిటిం
తా లేదు, వక వేళ అది రాజ పుత్రి అయినట్లు అయితే దీని గర్భమున వున్న శిశువునకు
యేమి కంఠారంబున కుపట్టుంబుగట్టి ఆ శిశువునకు సంరక్షణ జేసేము, మీరిందరికి
అగ్రహారంబులు వెయ్యి 1000 అధిక వస్తువులున్ను నేర్పుంగాయిత్తుమని చెప్పితే

ప్పలు మీరు తెచ్చే కట్నమూటలు మాకు అంగీకారంబు గాదు. గ్రామంబ్బులున్ను, కనకంబున్ను
మాకు నిమిత్తం మరియేమి అపేక్ష మాకు కావలసినదిలేదు. మేము కామముతో కోరినవా
రము కాము. మీరు చెప్పిన ప్రకారం మేము శిష్యుని వద్ద మరియేమి మరువలేదు. మీ
రలోగడ చెప్పిన ప్రకారం మీ చిన్నది వచ్చిన్నప్పుడే మేము భుజియింత్తుము. ఇది నిజంబ్బని
16 పలికి అక్కడ యున్న కుండంలో స్నానంబు జేసి స్వామికి అభిషేక పూజనంబులు
జేసి ఆ వేదవరాజు హోమంచూచి అయి, శిరియాలదేవి హోమానికి వెళ్లి అనేక విధము
లక్రతువులు వేద మార్గములతో యింటి తినగనుక శిరియాలదేవి చేత భోజనం చేయు
టంవల్ల మరిరేమి దోషంబు సంభవించదు. గనుక భోజనం కాండం ఆ విప్రశ్రేష్ఠ
కుని ప్రసాదంబని "శేషాన్నం యతి పాత్రః" అనెడి శ్రుతివాక్యంబు వున్నదియని
అందరు అంగీకరించి గర్భ స్త్రీ చేత భుజియింపరాదని శాస్త్రంబున్నదియని వల్లవారిని
వారి శాస్త్ర సంస్కృతి హాహాపించి పంక్తిలో కటుక వల్లభుండు చూడగానె శిరియాలదేవి
చే కల్పిత మున్ను లవణా ముంన్ను వత్తించుకొని అందరు భుజియించిరి. అప్పుడు
శుభ మహోత్సవంబు అయి కటుక వల్లభుండు చూడగా పుష్పవృష్టి అయినది. పిం
మ్మట కటుక వల్లభుని బలంబు అక్కడ నిల్వకుండా కొంతసేపు తాండవములు జేసి తాను వున్న
తనైశ్వర్యంబు బంధువర్గములతోకూడా తాను వచ్చి కటుకంబునకు జేరెను. ఇంక్కా శి
రియాలదేవి నిదేతక దానకు అక్కడ అక్కడికి తను వారి పంపించారు. — — —

(7) తదనంతరం ఆ మమకొండలో శిరియాలదేవి నవమాసంబులు నిండిన
శనాడు సంపద్యుక్తమైన గ్రహాలు వుండి చండ పరాక్రమంబు గలిగేటి సుతుండు గలిగె
ను. అప్పుడు సభవారులందరు పోయిచూచి శుభముహూర్తంబు వింటి తడు పర్వతం
మున్ను, నిర్ణయింబ్బుగా తెలుపని జాతకంబులు నిర్ణయించి మాధవ సమయంలో

శిశువు బహుశ్రేష్ఠమైన రాజు అవునని బోధకాయగాన తండు ఆశీర్వచనముజేసి ఆ
వృద్ధబ్రాహ్మణోత్తములకు కుత్సవంబులు పంచి తత్పు భాజనములకు పుత్రోత్సవంబు
పంచి గ్రహాష్టకంబాది ఆ రాజసుతుండు యువని ఏకచక్రంబుగా బాలించునని
జాతకంబులు వ్రాసి విప్రదంపతులకు విద్యుక్తముగనుయిం శిశువుకు యేమినా
మకరణాంశేయవలయునని ఆశిశువు రెమొక్కజనని అయిన శరియాలదేవి ని
అతిగి సంత్త ఆ యమెనవ్విని ప్లనియె, తల్లియు, దంత్రియు, దైవంబు, గురువుగా
రేగమక విరాటొక నామంబు వుంచమని చెప్పితే సభ వారులందరు శరియాలదేవి
17. ఒకొకవారలకు మెచ్చినఫు వంటివారై ఆశిశువునకు మాధవశర్మయని నామక
రణంబు జరిపిరి. ఈ నామంబు వెలిగించి మాధవశర్మ నిభార్య ఆశిశువును సం
రక్షణ చేస్తూ వుండగా ఆ బాలుండు దినదిన ప్రవర్ధమానుండై మన్మథుని జయించె.
సౌందర్యంబు గలిగి పంచవర్షంబులకు నబ్బాలునికి విద్యాభ్యాసంబు విధ్యుక్తవిధుల
జేసి తాను నిత్యం అభ్యాసించిన చదువులు నిత్యంబు మాధవశర్మనకు వొప్పగిస్తూ,
వచ్చేవాడు. మాధవశర్మయు విని మరియు పెక్కుశాస్త్రాభ్యాసములున్ను, రాజనీతులు
న్ను లోగడ రాజులు సలిపిన ధర్మంబులున్ను దెలిపి పద్మాక్షి గుడిలో యుంచిన్నవాడు
న్ను సంగడి పిల్లకాయలతో గూడా చదువుచూ వుండి వచ్చినాడు రాత్రి చదివే పలకాపు
స్తకం ఆయొకర పద్మాక్షి ఆలయంబున మరిచి మరిచి సంగడి పిల్లకాయలతో ఆట
లాడుతూ యింటికి వచ్చెను. మాధవశర్మయు ఆ చిన్నవాణ్ణి పిలచి నీవు చదివిన
చదువులు వొప్పగించమని చెప్పినంత్తట ఆచిన్నవాడు తాను పలకాపుస్తకం దేవళం
లో మరిచి వచ్చినది తల్చుకొని రెంతో వారికి తెలియనీయక యంత్తమాత్రమున్ను భ
యం మనస్సులో వుంచక ఆవేళ పద్మాక్షి గుడిచుట్టూ భయంకరాకారమైన దేవభూ

తర్వాత భేతాళ శాకినీ ఢాకినీ ప్రేత పరివారంబున్ను, రాక్షస యక్ష పరివృతులుగా వుండ
గా మయించిన్నవాడు యంత్ర మాత్రం వారలం జూచి ఝడియక దేవళంలో ప్రవేశించి
నంత్రౌ ఆ వృద్ధ వారు మోప్పమున్నుంగా పద్మాక్షి తనచేత పుస్తకమున్ను పలక పట్టుకొనియుం
న్నవారి వద్దకు అతిఘోర రూపంబులు దాల్చివున్నవారిని రప్పించి యున్నవారి నిమ్మక
చేతి పుస్తకమున్ను పలకయున్ను తీసుకొని యున్నవారు వారి సాహసంబున్ను ధైర్యంబు
న్ను శౌర్యంబునకుం మెచ్చి నీకు యేమి కావలెనని యిచ్చెకొమ్మని నీకు యేమి అపేక్ష అర్థ
మనిన్ని నీవు సచ్చరిత్రుండవు అపుడువని అనేక విధములుగా ఆడిన్న వాక్యాలు విని అర్థి
నంత్రౌ ఆ చిన్నవాడు అన్నవానిం జూచి యిట్లనియె. వినుమమ్మ శ్రీపద్మాక్షి పరమాంబా
ళ మా తండ్రి పశుపులకటుక వల్లభుండు మరిపి చతురంగ బలసమేతుండై వచ్చి నా
18 తండ్రి అయిన సోమదేవరాజును శిక్షించిన వృత్తాంతము ఆమూలాగ్రంగా తన తల్లిచే
విని నీకథలు అన్నియు దెలిపి నాకు యెక్కువ అపేక్ష యేమంటే కటుక వల్లభుని జయించే
శక్తి కావలెనని యింతే అపేక్ష లేదనిన పద్మాక్షి దేవి నీకు ఒక్క అభిలాష సిద్ధించు
ననికృపగలిగి తన వద్దయున్న ఖడ్గ ఖేటకములు ఆ చిన్నవానిచేతికిచ్చి నీకోరికలు
సాఫల్యం కాగలదని యని వరంబు నొసంగి నీచేత యీ ఖడ్గ ఖేటకంబులు వున్నపరి
యంతం నీకు జయంబు గలుగును. కటుక వల్లభుని సాధించుము. యీ సాధన నీకెంత
పనిన్ని నీ యొక్క శత్రువులు పాదాక్రాంతంబౌదురు. ఈ ఖడ్గ ఖేటకంబుల వ
ల్ల వెయ్యి యేండ్లున్న రెండు మాసములు నీ వంశం వారు రాజ్యభారంబు చేయుదురు. య
ని వరంబు నొసంగి తన యొక్క యోగబలంబుచేత తన సమీపంబున పశ్చిమముఖ
రై అక్కడ వున్న బిలములో ప్రవేశించుమని తనచేత చూపి ఆ బిలమున నీవు ప్రవే
శిస్తే అక్కడ నీకు కావలసిన సమస్త సైన్యమున్ను, చతురంగబలంబులున్ను, దక్షమా

యిలు సమస్తమున్న కల్గిను, తెల్లవారేటప్పటికి నీవు సమస్తైశ్వర్యములూ కూడావ
చ్చికలుసుకొందురు. మరిన్ని ద్వారలు వచ్చికూడుదురు. మరిన్ని నీకు ఖడ్గఖేటకములు
యిచ్చినాను. నమకనేమొక (వంశం యేకచక్రంగా వెయ్యితరంబులు వేలుదురు. మరి
న్ని, నీవు బ్రాహ్మణులు వేద వేదువైనట్టి జనులను, గోవుల సాధుల సంరక్షిం
చి యీశ్వరునియందు భక్తిభావము వుంచవలెను అని అమ్మవారు శలవియి
చ్చిన తదనంతరం ఆ చిన్నవాడు అమ్మవారికి సాష్టాంగ దండప్రణామంబు సమర్పిం
చి అక్కడినుంచి అమ్మవారి శెలవు ప్రకారం ఆ బిలమున ప్రవేశం సమయమున నా
కు విఘ్నంబులు, క్రూర సర్పాది పిశాచ, రాక్షస, వ్యాఘ్రాదులు సంభవింపుచున్నా
విని జూచి తాను ధైర్యంబు దాల్చి బిలమున ప్రవేశించి వెలపటికి సాగిరాగా అక్కడ
చతురంగ పదాతి వర్గములు భేరులు మ్రోతలు గావించెదరు కలిగిరి. వారి వివరం.
పరులు వారులు ఘటాఘటములున్ను. భద్రగజంబులున్ను, ధారలు మొదలైన వారలు
భూరి శంకములు తోకలిరి. అప్పుడు భేరి మ్రోతలు, శంఖధ్వనులు కరి ఘీంకార నాదంబు
లు ఘోష జీత ధ్వనులచే దిక్కులల్లాడ ప్రళయకాలము నాటి -- హయ - హేషితతి
చే అనేక ధ్వనులను, బిలమార్గము నుంచి వెలపటికి పడియకలిగిరి. ఇది మాధవవ
ర్మ అన్నవాడు చూచినవాడైయున్నిక వేశను నాటి వివరం॥—. — — —.
౬౦౦౦౦ భద్రగజాలు. అరువైవేలు. ౪౦౦౦౦౦ ఉత్తమాశ్వములు నాల్గులక్షలు,
౧౫౦౦౦౦౦ పదాతులు బలవంతులైన వారలు పదిహేను లక్షలు॥—.
౨౦౬౦౦౦౦॥ ఇది గాక మణిహారభూషణములున్ను, రెండుకోట్లు సువర్ణంబు
రెండుకోట్లు తీసుకొని నగరకులు వచ్చి శాప్పగించిరి. ఇరుపార్శ్వంబులను వర్జీల్వి
మొనగాండ్లు వచ్చి పోరాజా నిలువు పరాకు రెమెనుచు అందరు సంస్తుతించిరి. ౘ

ప్పుడు రాజపుత్రుండైన మాధవశర్మ వానిని మన్నించి వైభవములు గారవించి యొకరు కృ
తులు గానుచు ఆబాలము గూర అమ్మ కొండ్ర వద్దకి వచ్చి వానిని వెలపటనిలిపి తాను
వకరాడే షష్ఠషోడశ పాణి అయి మాధవశర్మ అన్నెబ్రాంబ్యాల ఇంటికి వచ్చి వారి
పాదములకు తన శిరమును అయుండె మ కుటుంబము వారయమ్మొ కిర అతని భార్యకున్ను
తన తల్లిరియుంటియనశరియాం లదేవం వృష్ణకున్ను శ్రద్ధగా మ్రొక్కె అప్పుడు వారు సుతుని
జ్ఞి కౌగిలించి చూచి కాని చెక్కిలి నాకిచుబుకంబు పుణికి మిక్కిలి ప్రేమగా మనల్ల
నిమిరి చక్కని శిరమును మునుకుర్లు మోపివఖనిమిషంబు నిన్ను బాయక కండ్లు
తో వెంబడి అయ్యె నీవు నీ పురాత్రి యొక్కడయుంటివి. నీ వృత్తాంతంబులన్ని చెప్పు
మని అడిగిన తల్లికిన్ని, మాధవశర్మ దంపతులకున్ను, తాను పోయిన పనిన్ని, సాంక
ల్యంగా పద్మాక్షి వరలబ్ధప్రాప్త మగా మొలిచె ప్పినంత్ర వారు పరాశ్చర్యంబు పొందిరి.
అప్పుడు ఆ బాలుండు ఈ సామ్రాజ్యంబులన్ని ఇయ్య మీకే యని చెప్పితే అందుకు
మాధవశర్మ యిట్లనియె. మేము వృద్ధులమున్ను, మా నేత్రంబులు దినదినాలకూ
పూతకుర వ అవుతున్నది. వణుకున్ను కరచరణంబులు వణుకుతున్నది. కంఠం
బునందు శబ్దంబు నిండ్లుత్తి పాసాలున్ను, సూక్ష్మంబు అయిన వేదపాఠంబునకు శక్తి
చాలదు. మాకు రాజ్యభోగంబు పనిలేదు. నీకు రాజ్యంబు తగునని, నీవే మాకు భాగ్యం
బని, నిన్ను మేము బుద్ధి వచ్చేదాకా పోషిస్తిమి, ఇకమమ్ము నీవు పోషించవలసినది,
అని పలికిన వృద్ధ విప్ర దంపతులజూచి ఆ చిన్నవాడు పద్మాక్షిదేవి వద్దకుంబో
యి అమ్మవారి సన్నిధిని నిల్చి అమ్మవారికి మ్రొక్కి. ఓ పరమేశ్వరీ, ఓ పుణ్యసా
ధ్వీ, ఓ పరమానందీ, ఓ తల్లీ, వినుము మాధవశర్మకు సామ్రాజ్యంబు ప్రసాదిం
చవలసినది. ఆ విప్రదంపతులకు బాల్యత్వం కల్గవలసినది అదేగా షష్ఠషో

నీవే దాల్ప వలెనని. అని మ్రొక్కి విన్నవింపను అమ్మవారు నిత నిసాహసంబులకు
న్ను, నిష్ఠా కార్యంబులకు, వైరాగ్యంబులకున్ను సంతోషించి మెచ్చి వరంబిస్తిని. అదియు
ట్టిది నిన పితా తఅయిన విప్రవరుని కిప్రాయంబు నీవెంత కాలంబు రాజ్యంబేలుదు
న్నావో అంత్ర కాలం ఆ విప్రదంపతులకు ప్రాయంబుగాని వురాజ్యంబేలుగలందుని
బు అరువైయేండ్లు భూమిమీద నీవు అమరత్వాన్ని పొందెదవు అనిన్ని. అంత్య పర్యంతం
ఆ విప్రదంపతులు యవ్వనప్రాయులై సుఖాన యుండెదరని వరంబున్ను, ఇద్దశేటుకం
బులున్ను యిచ్చెను. నప్పుడు నబ్బాలుండు సాష్టాంగంబుగా మ్రొక్కివేచి వాకు యిష్టసిద్ధి
గలిగెనని సంతోషిల్లి అక్కడనుంచి మాధవశర్మనియింటికరాగా ఆ వృద్ధదంపతులు
నవయవ్వనాంగులై వాప్పియున్న వారలం జూచి మ్రొక్కి సాధుభావంగా యుండెను. నం
తోటలు అనుమకొండ యేవేయరుకరాజులు ఆసేనలు, కరులు, బేరులు, వాణిజ్యములు,
భటాదివరులు, సంతోంయు బూంచి వారు ... అనేక బలంబులు వచ్చినది. మేముమి
మి కొంత వేవెను, మాకు తేమి శక్తియు నివారించి యెదురకపోన్నుబందుకు శక్తి బా
లదు. పోరాడవేము. మేము పైరంబు మానిదూరంబు బోవలయు. మే మయుంఖను
సంసారంబులు లేనియుండుతగము. ఇన్నిదినములు యీ అనుమకొండలో యుంటి
మి. శివేశ్వరుని మీద దూరగా అంత్రాల వాక విప్రుండు రాజును గురించి చెప్పుచు
న్నాడు. ఈ బాలకుండు పరాక్రమంబు చేసి నత దృత్తాంతంబ్బులతె లియజేయగా మాధ
వశర్మ యొరుక దేవరాజు వచ్చిక వచ్చియున్నని పలికె. మీరు క్రమవంతులు, భూదేవవరు
లను పోషిస్తిరి. విష్ణు - తత్వముల మొదలబాదుగా జరిగించి తరిఇంది వరకు విూరాజ్యంబు
బాగుగా చెల్లెటప్పుడు మీరు ఆ మరసాలెమల ఆవేష్టవయనకు పోయిరి కడరా
జ్యంబు సుఖంగా చేయవలెనది. అని విస్పష్టైన మాధవశర్మ ఆజ్ఞ చేయగా

రుకదేవరాజు తెలిశిన ప్రాజ్ఞుడు గనుక మాధవవర్మని ఆజ్ఞానుసారం అక్కడికొచ్చే
రి ఆ రాజ్యం పాలిస్తూ మాధవవర్మరాజు గారి ఆజ్ఞ పాలిస్తూ వుండెను. అంతట మా
ధవవర్మ అనే బాలకుండు పద్మావతి వరప్రసాదలబ్ధమైన ధనాలు ఆ నగరా
నికు తెచ్చి అందరిని వుంచి వారలు బాగా చక్కగా విస్తూ నాకము వయాత్రము న మాధవ
వర్మ సకలబ్రాహ్మణులకు సత్క్రతి అయ్యేలాగున దేవభూదేవ ప్రపంచ జనులు బాగు
గా శాసించి భావశుద్ధిగాను నడుచుకునె గనుక వారియొక్క ఆశీర్వచనంబులకు పా
త్రుండై శాలివాహనశక వర్షంబులు ౧౩౦ యిన్నూటలో మొదటి తారణ సంవత్సర మార్గ
శిర శుద్ధ ౧౧ గురువారం శ్రవణా నక్షత్రలగ్నమున సింహాసనారూఢుండాయెను. రా
~~జు అయిన మాధవవర్మ ఈశ~~ కానకు విభవ సంవత్సరమవుతున్నది. ఆ రాజు
అయిన మాధవవర్మ సకల జనంబులను పిలిపించి సకల వస్తువులిచ్చి ప్రేమతో
డి తమ తండ్రి అయిన సోమదేవరాజుకు శత్రుడు అయిన కటకవల్లభుని త
లచి తమ గోవుల తలచి కండ్లారంబుల తమ తండ్రి దగ్గర వుండిన ఆప్త వర్గములున్ను
మంత్రి సామాదికులున్ను రమ్మని వేళలు సంతోషంబుగా వ్రాయించి పంపించినంత
ట అక్కడ వున్న వారలు వజీర్లు, మంత్రులు, సరదార్లు, వర మంత్రివరులున్ను, రాజు ప్రా
శిన వేళ చూచుకొని బహు సంతోషయుక్తులై మూలబలంబులతో కూడా తమకు
రాజు గతించెనని వైభవంబున వచ్చినంతట మాధవవర్మయు వారిని మన్నించి వైభ
వముతో మా పూర్వ శత్రువు వాడు గనుక మాకు నిద్ర యెలాగున వచ్చునో, మన గో
ధనంబులు వాకున్న మనస్సు యేమాటు సమాధానమై వుండదు. అని బాలుల పిలిచి
కరి, హయ, కదంబం బెల్ల త్వరగా సమకూర్చుమని ఆజ్ఞాపించినంతలో వారు
సేనల్లో వచ్చి రాజు యొక్క ఆజ్ఞ బాగ చేయుచున్నారు. పే. పే. చమూనాథ. పా

౨౨ వజీలాన్ ఖాను, కటకంబు మీద దాడియెక్కి బారా పోబల ప్రౌఢిమ పరిఢవింప-
వలెనని, ఆని రాజు ఆజ్ఞ అయినది, ముందుగా పోవలెనని అని పంపించిరి.
అప్పుడు మన్నెలు, సర్దార్లు ధారలు కదలి చతురంగబలంబులతో కూడా వెళ్ళువ
దగాను వాడు ఉత్సాహముతో వరవాహనములు ఎక్కి వచ్చిరి. అంత్తలు నప్పుడు
ఆ రాజు చింత్త చందంబైన వివిధ వీరములు నన్న, రత్న భూషణములు నన్న, ధరియి-
యించి. శరధనుర్బాణములు, పద్మావతి ప్రసాదించిన ఖడ్గ ఖేటకములు నన్ను ధరి-
యించి తమ తంత్ర సామంతుల బలంబులతో కూడి సముద్రం ఎక్కెరు ఘోషవలె సే-
యా సైన్యం కదలినప్పుడు ధ్వని పుట్టినది. అప్పుడు భేరి వేయించి శంఖములు పూరించి
దిశనిండ్ల ప్రళయభైరవమూర్తి గౌరి తాను తన తల్లి అయిన శిరియాలదేవి తల్లి పా-
దములకు దండప్రణామంబు చేసి విప్రదంపతులకు నన్నమ్మె ఎక్కి చతురంగబలంబు
ల సంఖ్యంబులుగా ఉప పాంతులు, మంత్రులు, తన ఉభయ పార్శ్వములనడువ, సతి
పుణ్యస్త్రీలు దీపాలు నివాళింప్ప భోగాల వాండ్లు నృత్యం చేసిరి. ఆ కటకము నుంచి కదలి
కటకంబునకు రెండు ఘట్టు కొబ్బు ద్రవ్యత పాలుములు విడిచి, జనపదంబులయందు చోరజ-
నములను మూల్చి, గోవుల మరలిచి, వీరరసమున నిలిచి, మదకరుల మాయించి, మల్లి-
తి కటక భూవరుని పోనియ్యక హోరి. ఒక మాసంబు పోట్లాడగా బల్లహుని బలంబు-
లున్న, బిల్లచదర్చై పారిరి. కటక వల్లభుని తలద్రుంచి, పట్టం దోచి కొల్లకొనగ మూ-
డు కోట్ల ధనంబులు అప్పనంబులుగాని తమ గోవుల విడిపించుక వల్లభుని సుతుని
కి అక్కడ పట్టంబు కట్టి అతణ్ణి తన సంస్థానములో చేసి వుంచుమనుచు చెప్పి మాధవవ-
ర్మ తన సైన్యంతో మల్లి కరవాలభైరవ బిరుదు చెల్లించి అనుమకొండకు చేరి బహుసం-
భ్రమమున వుండె. తన పంతంబుని తెలిపెను, గోవుల మళ్ళించి, గోధనంబులను-

ఆవల యీవల కృష్ణానది వుభయతీరమున నున్నశైలప్రాంతంబుల మందు చేరువనుం
దిలను వేయించి అధికారుల గోపాలుల నేర్పరచి మెరుక దేవరాజు నందుకవి
23- చారితార్యం నిర్ణయించెను॥ తర్వాతను తామది కుర్రలు సాధించే కొరకు సైన్యంవారి
ని సిద్ధంకావలెనని సాటించి మంత్రి, రాజులు, మన్నీలు, ధారలు, మంత్రులు, పురోహితులు, పు
రోహితులు, మొదలైనవారు వాహనారూఢులై కొందరు పదాతివర్గంబులున్ను, దివ్యవ
స్త్రాలంకార భూషణులై వచ్చిరి। అప్పుడు రాజు వద్ద భేరులు బాగుడుతూవుండెను। అప్పు
డు మాధవవర్మ దిగ్విజయంబుకై వెలంగి సుగంధ మణి వస్త్రభూషణములు, దాల్చి
ఖడ్గఖేటకావళులు ధరియించి, శరచాప దండ చక్రాయుధములు ధరియించి తన తల్లి
అయిన శిరియాలదేవికిన్ని మాధవవర్మ విప్రదంపతులకున్ను, సాష్టాంగ దండప్రణా
మంబులు సమర్పించి వంత్రట వారు వేద మంత్రనంబులు నిత్యన్య మది నుత్సహించి
ఆశీర్వదించిరి। నారాజసుతుడు భూసిల్లి భూసుర ప్రకర సుందరులు శేసలు, ముత్యా
లశేసలు, చల్ల భూసురంబగు పైడి పల్లకి యెక్కి మాధవవర్మ బహువైభవముతో
వెడలె। అప్పుడు భేరులు ధారలు పెద్దనభేరుల్ వాద్యంబులు కాంగా పశ్చిమోత్తరయా
మ్యభాగముల వారు ఆశ్చర్యస్వై రాజులందరు వచ్చి, కరులు, రత్నంబులు, కనకాంబ
రములు, వర వస్తు నిచయంబులు, వాహనంబులను అర్పనంబులు తెచ్చియిచ్చిరి
రాజు యొక్క అనుమతి ప్రకారం వారు తమదేశాలకు పోయిరి। కొందరు రాజు
లు త్రోచ్చి వారి వారి బలములతో వచ్చి యుద్ధం చేసి నిల్వలేక పోయిరి। వారిచేతను
న్ను అర్పనంబులు గొనుచు నాల్గు దిక్కుల నుగెలచి అతి మోదంబుతో అను
వంకొండ జేరి విజయ సామ్రాజ్యలక్ష్మితో మహా వైభవంబున సింహాసనాసీ
నుండయ్యె। — ఈ మాధవవర్మని మహాను మాధవునివలె రాజ్యం [illegible]

చుండెను. — ఆసమయంబున ఆపట్టణంబున వున్న ఆభూసురులందరు
పొడగనవచ్చిరి. ఆశీర్వదించిన వారిఅందరిని జూచి వారలప్రేమజేసి కూర్చుం
చుండనియమించి వారలువచ్చినప్రయోజనంబులేమి అని అడిగిన
నయంబున, స్వామి, తామునేర్చి శివప్రయోజనంబులేమి మాకు విన్నవింపవ
లసినది అనగా ఆభూసురులందరు ఏకముఖముగా వినుము రాజేంద్ర, విభవ
దేవేంద్ర, మీతల్లిగారి యూరిలది విభూతి వికసమానంబయినషువంటది. గ్రామ
౨౪ ప్రాణములుకాపాడేనిమిత్తం పటుక వల్లభుని బాధచేత మీతల్లిచేత భుజి
యించితిమి, కలియుగమున క్షత్రియులచేత భుజియింపగాదని శాస్త్రంవున్నది.
అయితే ఆపదవేళలో నున్న(శ్రీ)చరఅయినప్పుడు శివప్రసాదంబనిసేవించ
గలిగెను గనుక యిప్పుడు మేము సప్త గోదావరీతీరమున అనుష్టానం చేసుకొని వుంటా
ము. అని రాజుతో చెప్పినంత్రటు మాధవవర్మ ఆభూసురావళికి ౧౦౦౦ వెయ్యి గ్రామం
బులు అగ్రహారంబుగాయిచ్చె. మరికొన్ని సంవత్సరములు జరిగిన పిమ్మట సంతానం
కొరకు చింతలోయుండి పద్మాక్షి వరప్రసాదంబున సుతుడు గలిగెను గనుక-
పద్మాక్షిదేవియొక్క వరప్రసాదలబ్ధుడైనందున అతనికి పద్మనేమండని నామంగావించె
ను. మాధవవర్మ అధిక విఖ్యాతి భూధరణీచక్రంబునేలె. మాధవవర్మయు పద్మాక్షి
పూజకు సకలపద్మయుక్తమైన పూలతోటలు పెట్టించి బహుజాగ్రత్తగా కాపాడు
తూవుండె. ఆసామీప్యమున వొక్కు కొండ బిలమునుంచి కన్యకలు పుష్పాలుతీసుకొనిపో
తూవుండిరి. వాళ్ళతోటకావలికాచేవాడు చూచి బిలములోనుంచి కన్యకలువచ్చిపు
ష్పాలుతీసుకొనిబిలంప్రవేశిస్తారు. అని మాధవవర్మతో మనవిచేసినంత్రటు మాధ
వవర్మయు యిది పద్మాక్షిదేవియొక్క మహిమ అనిభావించి తనకావల[illegible]

పద్మశేఖరునికి రాజ్యానికి పట్టంగట్టి ఆరాత్రి ఆబిలమార్గమున వచ్చేకన్యకలతోకలసి అమరత్వాన్ని పొందెను. మాధవవర్మ దేవతామహిమచేత నూరుపదియేండ్లు రాజ్యం ౧౧౦ చేసె. ఇదివరకు శాలివాహన శకవర్షంబులు ౩౯౦ సంవత్సరాలుండెను. — — — —

ఇతనికొమారుండు పద్మశేఖరుండు తనతండ్రి అయిన మాధవవర్మకన్యకలు గూడి ఆబిలమార్గమున అమరత్వంబొందెనని, అమరత్వంబొందిన తర్వాత తాము రాజ్యమేలుచుండి వైరిజాలంబులాంచి తనకు సంతానంబేదని చింతిస్తూవుండి బ్రాహ్మణాజ్ఞచేత సిద్ధేశ్వరునికి కూష్మాండ ఫలములతో పూజచేసి సిద్ధేశ్వరుని వరప్రసాదంవల్లసుతుడు గలిగెను. అతనికి వెన్నమరాజు అని నామకరణంచేసెను. కరుకవల్ల భుజబలిమిగా వుంటె తారగపతినందున అతనితోయుద్ధంచేసి జయించి రెండ్లు కోట్లద్రవ్యంబు అప్పనంబులుగాని తనకొమారుండైన వెన్నమరాజుకు పట్టంబుగ
25 ట్టి తాను ౭౮ దైనాళ్లు యేండ్లు రాజ్యంబు పాలించి శివసాయుజ్యంబు పొందినాడెను.
ఇదివరకు శాలివాహన శకవర్షంబులు ౪౭౪ సంవత్సరాలు అయ్యెనాళ్లు అవుతూ
(౯) వున్నది. — ఇతనికొమారుండు వెన్నమరాజు రాజ్యంపాలిస్తూవుండి వష్టు పుత్రుడుగలిగెను. పురంకరవెన్నడనే నామంచేయించి తాను నక్షత్రరాజులమజ్జయించి వృద్ధాప్యముచేత రంగాధర్మమున దీపి తనకొమారుండైన పురంకరవెన్ననికి రాజ్యంబుపట్టంబుగట్టి తాను ౭౨ డబ్బైయేండ్లు రాజ్యంబుజేసి శివలోకాన్ని పొందెను. ఇదివరకు శాలివాహన శకవర్షంబులు ౫౩౭ అయిదునూర్ల ముప్పైయేడు
(౧౦) డు - వుతున్నది. —.

తదనంతరం పురంకరవెన్నుండనే రాజు కొన్నికాలం రాజ్యంచేసి సంతానంకొరకు సిద్ధేశ్వరుని మండపాన మణులు రత్నంబులు మాణిక్యములు, నానావిధ ముత్యాల ముగ్గుపెట్టి బహువుత్సవంబులు చేయించి సంతుష్టుడు —.

శ్రీకృష్ణుని అనుగ్రహంవల్ల వక్షు సుతుడు గలిగెను. అందరు శుభసంతోషయు
క్తులై పెండ్లిగుండమహారాజు అని నామం నిర్ణయించి పోరంకి వెంకన్న మహారాజు పట్టా
భిషిక్తుడై రాజ్యం చేయుచుండగా కటక వల్లభుడు మల్లుబడితే అతడ్ని జయించి అ
తని కొమారుడ్ని కటకంబునకు పట్టంబు గట్టిన తనిచేత సువర్ణంబు అప్పనంబు
లు గొని వాహనకర్తల దిగ్విజయంబులు గైకొని అందరి నిరాజులజయించి అనుమకొండ
పురంబునకు మగుడి వచ్చి ఇబ్బది తొంబది మూడు సంవత్సరములు భూమి పాలించి
తన కొమారుండైన పెండ్లిగుండమరాజుకు రాజ్యంబు గట్టి తాను శివలోకవాసికైను.
శాలివాహనశకవర్షంబులు ౧౧౦ ఇరుమూటాం పది అవుతున్నది॥ — — —

ఇతని కొమారుండు పెండ్లిగుండమరాజు తండ్రిని మీరి చండవిక్ర
మకళా మండ్లమండగుచు రాజ్యంబు చేయుచు పూజ్యుడై పైకుల రాజ్యంబు
లు గెలిచియు వారలచే నప్పనంబులు కాని భూమి పాలించి దేవబ్రాహ్మణులకు దంపతి
పూజలు చేసి దేవతావరప్రసాదంబుచేత వక్షు సుతుడు గలిగెను. వతనికి మొరుకదే
వరాజు అని నామంబు గావించి తనయాజ్ఞలోన [struck-through word] పాశ్చదేశములకు వెళ్లియు
ష్పనాథమూలల తురుష్కబలములు అవలీలగా బట్టి వధియించి వానిచేత ౦౦౦౦౦
ఎనబది లక్షల మాడలు అప్పనంబులుకొని మగుడి రాగా కటక వల్లభుడు తన కటకంబు
లో మల్లుబడె నగనుక నల్లరుద్రదేవు అనే వాడ్ని కటకంబు మీదికి బంపినంత్రంటుచ
తురంగబలసమేతుండై అతడు కటకంబునకు చుట్టుముట్టడంబు వేసి యుద్ధంబు చేసి
మూడు నెలలు ప్రాసముకే పోరిన కటక వల్లభుడు చెడి ౧౧౦౦౦౦౦ యాబది లక్షల
యాభై వేల మాడలు అప్పనంబులు ఇయ్యగాను. నల్లరుద్రదేవు ఆద్రవ్యంబు గైకొని
ఓరుగాల అనుమకొండకు వచ్చి తన ప్రభువు అయిన పెండ్లిగుండ మహారాజుతో

న విశేయగా అతడు కోపించి నీవు యిప్పటి వేవేనే అప్పనంబు యీవేక స్వల్పంబులుగా తె
చ్చితివి అని కోపించి తానే పయనమై కదలి చతురంగబల సమేతంబైన సేనలతోను వె
త్తి పోయి కటకంబుపై నెరెండు నెలలు యుద్ధంబుజేశి నంత్రలో కటకపు వారు కుండు నిర్వ
హించ లేకయిప్పటి అప్పనంబులు యిచ్చిన అవి కైకొని తన బలంబులకున్ను కొంత్త
బ్రాహ్మణులకున్ను పంచి పెట్టి అష్టదిక్కులలోని జయస్తంభంబులు నెత్తించి
యితని కొమారుండైన యెరుకదేవరాజు బాలుండై యుండగా తానుబల దక్షతైయేనిమి
దియేండ్లు రాజ్యంబు పాలించి శివలోకాన్ని పొందెను. శాలివాహనశక వర్షంబులు
౧౧౮౮ ఆరునూట యెనభైయేనిమిది అవుతున్నది।।

౨౬. ఇతని కొమారుండైన యెరుకదేవరాజు బాలుండై యుండగా యితని మేన
త్త కుంతలదేవి అనే ఆమె రాజ్యానికి దక్షతలయి మంత్రులు మొదలుగా రాజ్యం వహిం
చి గుజరాష్ట్ర, మహారాష్ట్ర, ఘూర్జర, యవన, రాజులపై దండువెడలి వారిని వారి
27 చే తగు ధనములు అప్పనంబులుం గాని అచ్చట జయస్తంభంబులు వేయించి
అనుమకొండకు మగుడి వచ్చి రాజ్యంబు లేలుచూ వుండగా అప్పుడు కటకవల్ల
భుడు మల్లక బడితే తాను కతివాం యుత్తున మైన భటుల ఘనంబులు కూడా కాని
రాజ సంగ్రామ అనే వాళ్ళ రాయవకు దళవాయును గా వించి పంపించి నంత్రల్లో అ
తడు పోయి కటకవల్లభునిలో ఆరు నెలలు యుద్ధంబుజేశి అతన్ని ద్రుంచి అతని పు
త్రునికి పట్టంబుగట్టి యెప్పటి వేవేనే అప్పనంబులూ గాని పుచ్చుకొని తెచ్చి కుంత్తలదేవి
కి యిచ్చి గాల్లమె మెచ్చెను. తదనంతరం గ్రపండా మ్మిది యేండ్లు కుంత్తలదేవి రా
జ్యంబు పాలించి యెరుకదేవరాజుకు పట్టంబుగట్టి తాను శివలోక ప్రాప్తినొందెను గా
లి వాహన శకం ౧౧౦. యేడు నూర్ల వేడు అవుతున్నది।

31) తదనంతరం మొరుక దేవరాజు నవయవ్వనారూఢుండై అనేక దేవతావ
ఘటితన్నగాలు వగైరా. అంగ, వంగ, కళింగ, నేపాళ, చోళ, బంగాళ, నేపా
ళ, పాండ్య, పుళింద, మొదలైన రాజులందరిని తాను తేజస్సాక్రాంతుండై దేవేంద్ర
సమానంబైన భోగంబు భోగిస్తూ వుండెను. అంత్యట దేవగిరి మొదలైన నదియాశా
శ్రమములో నడిచి అతడు సాధించి వానిచేత ౦౦౦౦౦౦ యెనబది లక్షల సువర్ణంబులు
గాని మరుడి విప్రజనములకు యిచ్చి వారల నెల్ల యిచ్చి భక్తి చేసి తనకు పుత్రుండు
లనవ వైనస్థాపించి పుత్రుడు గలిగితే పౌత్రుడు గలుగు, గోత్రం పవిత్రంబవును
అని పుత్రుడు గలిగే సాధనం తెలుపుమని బ్రాహ్మణులకున్ను, మంత్రి సామంతుల
కున్ను తెలియజేసి నంతట వారు అనిన దివిను, మొరుక దేవరాజు పుత్రకామేష్టి
అనేటిది కే వశం పుణ్యఫలత్వం అది శ్రోత్రియులచేత చేయిస్తే గోత్రం వృద్ధి అవు
ను, మహాప్రతాపం గల్గిన పుత్రుడు గలుగును. అతడు కేవలం శౌర్యవంతుడు అవు
ను. అని ద్విజులు చెప్పినంత్యట మొరుక దేవరాజు అనుమతించి అక్రతువు మ
హావైభవంబులో సాంగంబుగా చేసినంత్యల్లో పుత్రుడు గల్గెను. ఆ పుత్రుండు స
త్యసంధుండు, గనుక భువనైకమల్లుండని నామంబు గావించెను. అంత్యట మొరుకదే
వరాజు విజయనగరంబుపై విఖ్యాతంబుగా గజబృందములున్ను చేరికల ధారల
లో గుండె విజయనగరంబుపై దండు వెడలి అచ్చట విజయనృసింహ విజయశా
యలనిచ్చి వారి వద్ద వెల్ల కాల్చి నతని చేత అప్పనంబులు గాని నతని తనయాజ్ఞకులో
నుగా జేసి మరుడి అనుమకొండకు మంత్రులుండాను విజయలక్ష్మి తోడవచ్చి తా
ను [illegible] దక్షిణాభిముఖ యెండ్లు రాజ్యంబు చేసి తనకు మారుడైన భువనైకమల్లుకు
రాజ్యంబు గట్టి తాను శివలోకంబునకేగె. శాలివాహన శకవర్షంబులు [illegible]

యేడుమూర్లయెనుచ్చై ఆరు అవుతూ వున్నది॥ — — — —

ఇతనికి మారుండు భువనేకమల్లుండు పట్టాభిషిక్తుండై రాజ్యంబుపా
లిస్తూ భువనేకమల్లుండనేకలీల చెల్లించి అంన్నిరాజులనెలిచి కటకంబురాజు మన్నబదివుం
డినందున తనబలంబులుం కటకంబుమీదికి వెడలించి ముట్టడివేశ్శవాన్నిద్రుంచిపా
నిసుతునికి అచ్చట పట్టంబుగట్టి వానిబిరుదంబైన వరాహచిం హ్నాలుగాని విజ
యంబునైకాని వేశవేమ మగుడి విజయనగరంబుపై దండుపెడలి గజబజి గాజేశి
విజయంబునైకొనెను। అప్పుడు విజయనగరం స్థానం వారాయలు భువనేకమల్లునక
ప్పుడు, మణులు, హారములు, కాణాకెలుంన్ను చెల్లించి మరియును పరివారములుంన్నుయిచ్చి
మరింయు విలాసవతియు, కాంత్తవతి, గుణావతి, రూపవతి, సర్వసౌభాగ్యవతి—అనే
లక్షణములు వాప్పుచున్న పంచకన్యలను భువనేకమల్లునకుయిచ్చికె వళంప్రతితో
సుముహూర్తమున అందరిని పిలిచి గుణావతి అనేతనసహోదరిని పిలిచి శ్రీరం
గదేవి నిచేరం గబిలిచి హారంన్న సకలభూషణములతో భువనేకమల్లునకుయిచ్చి
అనేకగ్రామంబులు కాంచీపురంబు ఆదిగా చోళదేశంబు నరటన్ని శ్రీరంగదేవికి పసు
పుకుంకుమకుంయిచ్చి యిప్పుడు బంధుత్వంగా నడువవలెనని। అనింన్ని వుంద్దర
B.౩౦ నయున్ను, శృంగారరసంతో వుండెటువంటి తనకొమార్తెను మూడులోకములయందు అసమాన శృంగారం కల్గిన విభ్రమోన్నతురాలైన గంగాంబికెను పిలుచుక వచ్చి సమస్తమైన భక్తులకు వదంబరచి దండమును చేయించి, శుభచిహ్నాలుగా ముత్తైదుల

దరు.. సలుపెట్టినవారైరి. అప్పుడు శివబలం అనే మహాలోకం యందు శివసద్భక్తి తోయు
క్తమైన యాగం గాంబికెను బసవేశ్వరునికి యిచ్చి వివాహం చేసెను. ఆ కాలం యందు నవగ్రహ
ల యొక్క రాశిన సుఖాన్ని చూస్తూ వుండెను. అటువంటి -- యందు బసవేశ్వరుడు ఉత్సాహ
మనే వార్ధియందు వోలలాడుతూ వుండెను. ఆ కాలం యందు మంచిదినము వారం శుభము
హూర్తం విచారించక వివాహం చేసియిచ్చెను. అది యెటువంటిదంటే ఈశ్వరభక్తులయొక్క
క్తసావలోకనమైన దినమే లగ్నం, శంకరభక్తులయందు విశ్వాసంతో వుండేదే ముహూర్తం భ
క్తులయొక్క ఆశీర్వాదమే గ్రహాలబలం గనుక అటువంటి బసవేశ్వరుని యందు భక్తులయొ
క్క అనుగ్రహం నిండాకద్ద గనుక ఈప్రకారం వివాహం ధరయందు యీ మహోత్సవం
త్రిలోకములయందు కీర్తించసాగిరి. ఆ కాలమునందు బసవేశ్వరుడు పరిపరి విధములుగా
అఖిల మహేశ్వరులైన యీశభక్తులకు ఇష్టార్థములు ఆదరణతో యిచ్చి, తాను పరిచారకంగా
అంత్యమందికి తృప్తి చేసి ఆ మహేశ్వరులకు అప్పటప్పటికి సాష్టాంగ దండప్రణామం చేస్తూ
కరయుగములు ముకుళించి విన్నపం చేసినది యేమంటే, ముందుగా వుండిన ప్రతిది సంగ
మేశ్వరుడు ప్రసన్నస్థలమైన నా గురువు వున్నాడు, కాకా నేను పోయి వారి పాదములు చూచి
అక్కడ భక్తితో లోలగకుండా పూజచేసి మీ యొక్క అనుగ్రహం వల్ల భక్తిచేస్తాను. అని
మహోత్సవమైన గణాధీశ్వరుల యొక్క అనుజ్ఞ తీసుకొని జనిశ్రేష్ఠుడైన బసవేశ్వరు
డున్ను, భార్య అయిన గంగాంబికెయున్ను, అగ్రజురాలైన నాగలాంబికెయున్ను, వరుము
గ్గరున్ను, మామ అయిన బలదేవుని అనుమతంగా పంపించుకొని సద్గురు ధ్యానం అనే యో
గంతో తత్పురం వెడలి కప్పడి సంగమం అభిముఖుడై నడుస్తూ వస్తూ వుండగా తమ సద్గు
రువయిన కూడల్లి సంగమం తమ దృష్టికి అగోచరంగా కానబడినదాయనుండు తృ
ష్టి భక్తితో అక్కడక్కడ నిలిచి వస్తూ బసవేశ్వరుడు గురువును స్తోత్రం చేస్తూ

ఇష్ట మంత్రంతో యీ ప్రకారం యోజన మాత్రం వెళ్ళి వచ్చెను। అప్పుడు జనివర్గ వింగదామె
దలు గురువు యొక్క అనుగ్రహంతో భక్తి వచ్చేదికద్దు। ఇప్పుడు యీ బసవేశ్వరు స్వామితో
31 భక్తి కుదురుతున్నది। అని అనేక విధములు గా కీర్తిస్తూ వుంది. ఆ కాలం యందు బసవేశ్వరు
డు అత్యంత భక్తి సంతోషంతో గురువు వుండే కూడ్లి సంగమం ప్రవేశించెను। ఇతని మహా
త్యం నిత్యం చేసేటందుకు శేషునికైనా వశము కాదు। ఆ యొక్క గురువు వుండే పురము యొక్క ప్ర
కారం వుందంటే, నదులు పుణ్యతీర్థ సమూహములున్న, దేవాలయములు వారని వాసము
లున్న, గిరులు కాంచనాద్రితో సమానమైనవిన్ని, తరువులున్న, రుద్రాక్ష తరువులున్న, పవిత్ర
తమైన వనాంతరముల నవకుసుమముల గుచ్ఛముల విభూతి యొక్క ----- వ
వెసే శోభిస్తూ వుండెను। ఆ పురంప శువులు కామధేనువులతో సమానమైనవిన్ని, ఆ పురం
వెయింరలు నంది రూపుతో వుండబడిన. ఆ గ్రామంలో వుండే బావులు సరస్సులతో సమా
నమైనవిన్ని, ఆ పురం నరులు ఈశ్వరాంశకులున్న. ఆ గ్రామం యందు వుండే వారంతా సంత
తి వసు సంతతికి కారణం అయి వుండేవారున్న, వారి స్త్రీలు అంతమంది పతివ్రతా వి
శేషంబు కల్గి వుండేవారున్న, ... అన్ని తత్వ విచారమైన భాషలున్న, ఒకరికొకరు
చినా మృదంగం మొదలైన వాద్యముల ఘోషములున్న, వీధులు రంగవాలకెలోమ నోహ
రమైన అంగళములున్న, ఈ ప్రకారం వుండే కూడ్లి సంగమం విరాజిల్లే యడల కైలాసంతో
సమానంగా వుండబడినదాయను। ఈ పురము యందు దుంతేజములున్న, అధములున్న దు
ర్జనమున్న, నిష్ఠురమున్న, ఉదాసీనం, వికల్పం, అస్థిర వచనం, ఆచార దూరం, పాతకం,
భిన్న పాపం, విరసం, అజ్ఞానం, నిందకం, నిక్కరులు. ఈ ప్రకారం వుండబడిన వారు కైలాసాధా
నికి బ్రతికినా కానివేరు కాబట్టి ఆ పురం మహాకీర్తిని వహించి వుండెను। ఈ ధరణి యందు కూ
డలి సంగమేశ్వరుడని మహా విఖ్యాతిగా వుండెను। ఈ ప్రకారంగా ప్రసిద్ధిగా వుండే...

సంగమేశ్వరుని దేవాలయమునకు బసవేశ్వరుడు పోగా సమస్తమైన భక్తులు ఎదురుకొని
పిలుచుకపోయినంతట మహాద్వారం వద్దనే బసవేశ్వరుడు సాష్టాంగ దండప్రణా
మంబు చేసి ఆగమ పురాణార్థములతో వినూత విభాగ సూక్తములతో మనోహరమైన
వచనములతో అనురాగంగా స్తోత్రం చేస్తూ వుండెను. ఆటువంటి కాలమందులో
గడజనమైనప్పుడు లింగ ధారణం చేసి పోయిన వేషం వెలిసి సాంబశివుడు వేషం వేసు
B.O.2 కొని గుడి ద్వారం ముందర కానపడిన వాడాయెను. ఈ ప్రకారం కన్పించిన సద్గురుమూర్తి
యీ బసవేశ్వరుడు మనసు యందు దిగులుపడి సంభ్రమించుచు మహా భయమున్ను, ప్రీతి
యున్ను, భక్తియున్ను, చిత్తం యందు వుండబడిన వాడై హర్షంబుతో తానున్ను ఆలోచనచే
స్తోత్రించి సాష్టాంగ నమస్కారం చేసి ఆనంద బాష్పంబులతో పాదకమలములు కడిగి పూ
జచేసినవాడై --- శరీరం అర్పించవలెనని వుండే కాలమందు సాంబమూర్తి అతిదయా
మృతరసంతో నిండిన చూపులతో --- దినములకు కలిగిన కామారుద్రుడైన బసవే
శ్వరుని మీదికి ఎత్తి విడువకుండా ఆలింగనం చేసుకపోతూ వుండగా బసవేశ్వరుడు విడి
పించుకలేక నివేదనం చేస్తూ వుండి ఆ పుష్కరములు ముకుళించి శివుని పాదకమలంబు
దు దృష్టిపెట్టి ఆనంద బాష్పంబులు కురుస్తూ వుండగా ఇటువంటి బసవేశ్వరుని మహాభ
క్తికి మెచ్చి తన యొక్క ప్రసాదం యిచ్చి ఆ బసవేశ్వరునితో సద్గురు అయిన సంగమేశ్వ
రుడు అనినది. వచ్చేవి తప్పువారి ఎరుంగని మహాత్మా వినినావు. నీ యొక్క ఆచారమున్నూ నీ
సద్గుణ సమూహమున్ను, వినినందున సంతోషమాయెను. లోకం కాలం ప్రవర్తనందే
సినట్టుగా సజ్జనుల భక్తితో దీని కూడిన వాడవై నిష్కళ భావంతో ఆచరిస్తూ వుండు బ
సవేశ్వరా అని శివలాంఛనమైన భక్తుల సముదాయం యందు యీశ్వరుణ్ణి చూచినట్టు
గా చూడు. నీవు వారి అవగుణంబులు చూడవద్దు. అయితే అది మంచిది అని తెలిసి

రాదు, అట్టివారికొట్టి నా మనస్సుయందు అస్పృహా విచారించవద్దు, వారి పాదములకు శరణు
అనివుండు. బసవేశ్వరా ఇంకా కులవిజాతులు అయ్యి వుండి లింగధరియించి వుండేటటువం
వంటి వారిని విజాతుల భావకంగా చూడవద్దని. ధృఢమైన నియమం పట్టిన అధిక్య
త్రింకం వచ్చినప్పటికి అయినా విడువవద్దు. అని నవ్వే హర్షంలో భక్తుల కుల గుణయందు అ
స్పృహా విచారించక వుండు. ఇటువంటి గుణములు కల్గి వుండినట్లు అయితే అది మోక్ష
పొందువరిస్తి. పరస్త్రీ పరధనం ఇటువంటి వాటియందు మనస్సు వుంచవద్దు. అని శి
వభక్తులైన జంగములు చూచితే నన్ను చూచినట్లుగా చూచి సాష్టాంగంగా వారి
యొక్క పాదరేణువులు ప్రసాదంలో పరిగ్రహించుము. అని ఈ ప్రకారం మృదుమ
ధురంగా చిలుకలతో బోధించి సత్కరించినప్పుడు తాను బాలుడైన బసవేశ్వరుని
B.33 లో వందనం చేయించుక మహాత్ముడైన శివుడు ఆక్షణం యందు ఇయ్యవలెనని.
- - - - దేవాలయంలోకి పోయి వుండిన వార్తైతి. ఈ యొక్క మహోత్సవమునకు పురజను
లుత్తమలో హర్షపడిన వారై ఉండిరి గదా. ఈ బసవేశ్వరుడు మహాదునిలోన మ
నమైన వాడు గాని మనుజుడు గాడు. ఈ దేవాలయంలో వుండే ముక్కేశ్వరుని లో
గడయవ్వరు అయినా చూచిన వారున్నారా. ఈ నీలకంఠేశ్వరునికి బసవన్నయం
త్త వినయ భక్తతో సంగమేశ్వరుడు తాను వచ్చి తాపస రూపు ధరియించి మహా
ప్రీతిలో నశరంధడవి అబ్బుకొని తన ప్రసాదం యిచ్చి సంతోషంలో సంగమేశ్వ
రుడు దేవాలయం చూచ్చి అంతర్ధానమాయెను. ఇటువంటి బోధ్య లోకమయ్యం
దు అని అందునుంచి మేము వారి దర్శనం బసవేశ్వరుని నుంచి కృతకృత్యులైతిమి మీరును
అయించి బావురే బసవన్న, సత్పాత్రాలంప భావురే, భక్తి వర్ధనం బావురే, జయస్వా
మీ. లోకం యం ... అంధకారం పోగొట్టెటందుకు దీపం వంటి వాడవు బావురే స్వపృశి

వని కాపాడుడవు కావా, పాప నాశనంబు సవస్తువు కావా, లోకేశ్వరు నిత్యం తన్ కరుణా కల్గినవాడ
వు కావా, ధరణీయందున్నది వయించి నందుకు ఫలం యీ ప్రకారం వుండ వేసెను మేము జ
న్మించి నది ఎందుకు పనికి వచ్చును ఈ ప్రకారం స్తోత్రం చేసిరి। తదనంతరం శివభ
క్తులతో కూడి పరమోత్సవం తో కూడ సంగమేశ్వరుని అనుభవ మంటపం యందున
వారసభ చేసుకయుం బసవేశ్వరుడు వుండిన వారై త్రికాలములయందు గురువు అయిన
కూడలి సంగమేశ్వరుణ్ణి పూజచేస్తా గురువును స్తోత్రం చేస్తా సుఖముగా అక్కడవుండినవాడా
యను। అక్కడ కల్యాణపట్నంయందు ఉత్తమాచారమున కుశ్రేష్ఠుడైన భండారి బలదేవమం
త్రి బసవేశ్వరునికు మాతేను యిచ్చి వివాహం చేసినందున కైలాసముయందు ప్రమథగణాలని
నవారై ఇటువంటి పుణ్యాత్ముణ్ణి చూడవేసెను అని పిలుపించినందున బలదేవమంత్రి కైలా
స నివాసుడాయెను। అటు తరువాత బలదేవుని బంధువులు బలగం ఆ ప్రజనములను రాజారి
యిన బిజ్జలరాయుడు పిలుపించి లోనువారి లో ఆ నేను గదా బలదేవునికి యవ్వరు అయి
న పుత్రులు అల్లుండ్లు పాతవల్ల బుద్ధిమంతులైనవారు వుండి బలదేవుని వలెనే యీ ఎక్కువిని
B.34 గామోగములున్న రాజ్యం పరిపాలన చేసేవారు యవ్వరు అయినవున్నారా అని రాజు అని
నందున ఇతర ప్రధానులు అని గదా, ఒంటిమ వారా బెంగ్రా. ఉన్నారు బలదేవునికాం మాతేను
యిచ్చిన అల్లుడు ఉన్నాడు, ఆయన యటువంటి వాడు అంటే మహా వినయ విధేయుడు, మా
ఎక్కు రాజ్యం పరిపాలన చేసి ఉద్ధరించే సామర్థ్యం కల్గిన వాడున్ను, దోషరహితుడైనవా
డున్ను, మహాబలవంతుడున్ను, నిర్మలమైన సంగమేశ్వరుణ్ణి ప్రత్యక్షముగా చేసుకున్నవాడా
యను। అతని ఎక్కు మహోత్సవం అన్ని లోకములకు తెలుసును కాబట్టి అటువంటి వాడు
యితే నే ఎక్కు మంత్రితనానికి చక్కగా వుండును। అని యీ ప్రకారంగా చెప్పిన పిరాజుని
ని అయితే అటువంటి సుగుణాలు కల్గిన అల్లుడు వున్నాడా! అని అప్పుడు పట్నం

న్ని చక్కగా శాస్త్రం చారించి మిక్కిలి ప్రధానులను, కొంత సైన్యమున్ను. ఈప్రకారం యిచ్చి బస
వేశ్వరున్ని పిలుచుకరమ్మని పంపించెను. వారు అపుడు సంగమదేవుని వద్దికి పోయి మహా
భక్తి తరంగంలో వుండే బసవేశ్వరుణ్ణి చూచి నమస్కరించి విన్నవించిరి కదా. స్వర్గ మర్త్య
పాతాళలోకముల యందు ... తాపనాదులు యిచ్చే సామర్థ్యం కల్గినవాడవు. ఎక్కువ
యి మన్నించవలసినది. నిరంతరం శివభక్తి అనే అమృతం పానం చేసినవారికి ఇతర అపేక్షవుం
డునా? కాబట్టి లోక హితార్థం నిమిత్తం మా ప్రార్థనలు అవధరించి రాజుగారి ఒక్క అంతః
కరణాన్ని తృప్తిపించేటందుకు మీరు సాధ్యులు. అయితే పృథ్విని వక్రంగా పాలిస్తూ వున్నారు కా
బట్టి ధారుణికి అగ్రపట్టు మున్ను, అపారమైన భాండారానికి, బహుపరివారానికి న్ని, ఆప్తజ
నులకున్ను, విశ్వాసమునకున్ను, బిజ్జలరాయుని భూరి సామ్రాజ్యానికన్ని, సకల
భారం వహించేటందుకున్ను. ఈప్రకారం విచారించేటందుకు మిమ్మల్ని విన్నవించి
తరం యవ్వరు వున్నారు. రాజు తన వట్టుకు భోజనం చేసుక వుండేవారు. కొడువ ధరి
త్రిభారమునకు ఆధారమునకు నీవు విచారించి యవ్వరు వున్నారు బసవమంత్రి అని. కా
గా కల్యాణ పురమునకు విజయం చేసి మమ్ముల ఉద్ధరించవలసినది అని ఆ ప్రధాను
B.35 లయొక్క విన్నపం అవధరించి భక్త హితార్థంబు చెయ్యవలసినది మనస్సు యందు తె
లుసుక అప్పుడు వారి మాటలకు అంగీకరించి ప్రయాణమైనంతలు భక్తజనులు తమ
చుట్టు చుట్టుగా వారికి నమస్కరించే శిఖరుణగర సంతోషాలలాంటి వారి అనుజ్ఞ తీసు
క వస్తూ వుండగా ఫణివారలు ముందర పోయి రాజుతో చెప్పినందున అపుడు పట్టణం శృంగా
రించినది సాలుసాలు మార్గంబులును, బాజారులున్ను, విపణి మార్గంబులున్ను, గృహము
లకు నానా విధాల తోరణములున్ను కట్టి మణి మయ తోరణంబులు అక్కడక్కడ కట్టి
తా మార్గంబులలో బాజారులందు అద్దంబులు పెట్టించి ఈ ప్రకారం అపారమైనలో

రణంబులు ఆన్నిద్వారములయందు కట్టించి ౧౨ పన్నెండు ఆమతవృద్ధమైన కల్యాణపుర
ము అనేకశృంగారం అష్టశోభనములతో అలంకరించినవారైరి. అప్పుడు రాజు అయిన బిజ్జలుడు
వీరశైవులును నూతనమైనపీతాంబరం కట్టి నవరత్నాలతోని మాణిక్యమైన ఆభరణా
ములు అలంకరించుక బసవేశ్వరుని వైభవం చూతవచ్చెను అని కాంక్షతో దండనాథులున్ను
అమాత్యవేశ్యలుల సమూహమున్ను, సామంతులున్ను, గుర్రములున్ను, ఏనుగులున్ను, ర
థంబులున్ను, పరివారసహితంబుగా మనస్సుయందు అత్యంతసంతోషంబుతో చండతే
జంబుతో నడుస్తా వుండగా, ఉద్దండమైనసేనయొక్క పదఘాతకి ధరణి చలించెను. అష్ట
దిక్కు(లు)న్ను, భేరిదుందుభి మొదలైనవాద్యఘోషంబులకు చెవుడుపడెను. ధారుణీపతి
అయినరాజు యీప్రకారం నడిచి కొంతదూరమున అసమానపరాక్రమవంతున్ను, నిష్క
ళంకసారము అత్యుదారమున్ను, సూర్యజనమందారుణ్ణి, భవదూరుణ్ణిన్ని, కరుణారసామృత
పూరితుడైనలోక [illegible] వమయ్యైన బసవేశ్వరుని ఆకారం ఆలోకిస్తూ రాజు గజము దిగి
కాలునడకతో యెదురువచ్చి సమీపమునకు పోయి ప్రాకటప్రియవినయపూర్వకంబుగా
స్వీకరణాసతోరసంతోషమ్ము చేసి రాజు బసవేశ్వరుణ్ణితో అనినదియేమంటే. ౨౦౦ పట్టమదా
ధముగైన గజములున్ను, శోభిస్తూ వుండే ఉత్తమ అశ్వములు ౯౦౦౦ తొమ్మిది వేలున్ను, మూలబ
లం ౧౯౯౦౦౦ లక్ష తొంబయి తొమ్మిది వేలున్ను, ఈసేనయందు శ్రేష్ఠమైన ప్రధానులు
౧౨ పండెండుమందిన్ని ఈప్రకారం వుండేటువంటి వాటికి అన్నిటికి శ్రేష్ఠతంగా ప్రధానత్వం
5.36 చేసి రాజ్యం ఉద్ధరించి పాలించమని రాజు బసవేశ్వరునితో చెప్పినవాడాయెను. అప్పు
డు రాజ్యాధిపతి అయిన బిజ్జలరాయుడున్ను, బుద్ధిశ్రేష్ఠుడైన బసవేశ్వరుడున్ను, ఉభ
యత్ర మహోత్సవంతో సమస్త వినోదంగ పూసన కొలుస్తూ వుండగా వస్తావుం
డేసమయమందు పురముయందు వీధివీధియందు స్త్రీలు అనేకశృంగారములతో వచ్చి

చిన వార్తైరి. అప్పుడు అనేక రాజ సంఘమున్ను, వేద పాఠకులున్ను, పుణ్యాంగనలైన స్త్రీలున్ను, వో
రయులు ఇస్తా వుండగా అనేక వాద్యఘోషంబులు తోచ చతురంగ బలము కొలుస్తూ వుండగా
విపణి మార్గములందు అక్కడక్కడ పురమహాద్వారంబులు దాటి వచ్చి రాజు మెంకటవగరు
తువచ్చి సభాస్థానము యందు అన్ని వినియోగముల వారితోను సభ చేసుక కూర్చుండి పరస
సల్లాపముల తోను వుండే సమయమందు వారుణి లిఖితం వప్పబడిన లిపి వచ్చి అంబరం
యందునుంచి ఆకస్మికంగా భూవరుడైన రాజు మొకటన సన్నిధియందు పడెను. అప్పుడు
ఆదివ్య రాజు చేతి తీసుక చూచి తెలియనందున నానా లిపి. గ్రంధంలో వార్య
గన్నడ లిపి, ద్రావిడ లిపి, పారసీ లిపి, తాళ లిపి, మొదలైన లిపులు, తెలిసిన కరణాలను
పెద్దలైనవారిని పిలుపించి బిజ్జలమహాపతి తానుపట్టిన పత్రికె వారి చేతికియిచ్చి
యీ పత్రికార్థము మీరు ఎంతమంది తెలుసుక చెప్పుమని ఆజ్ఞాపించెను. అప్పుడు
ఆ పత్రికె చేతికి తీసుక చూచి శివ లిఖితంగనుక తమకు తెలియక పోయెను. అప్పు
డు తమలో తాము వెరగుపడి కరణీకులు పత్రం రాజు ముందర బెట్టి విన్నపంజేసి
నది కాలిపి తెలియదు ఆలోచన చేసి చెప్పవలెను. అది యసువంటిదంటే కుమా
రస్వామికిన్ని గణపతికిన్ని, బ్రహ్మకున్ను, నారాయణునకు, ఇటువంటి మను
ష్యులకు తెలుసును గాని మాకు తెలియదు అని చెప్పినవార్తైరి. అప్పుడు రాజు వినినవాడై
అనినది. ఇది యెవ్వరు అయిన దీని అర్థం తెలిసి చెప్పినవారికి విశేషం మెచ్చైనవిధి
చైరెండువిని యోగముల వప్పగిస్తాను. అని చెప్పిన పాఠాంతము. అప్పుడు రాజు చేత
వుండిన లిఖితం బసవన్న చేతికి ప్రీతితో తీసుక గురుధ్యానం చేసినవాడై తెలిసి అనేకజ
నులు సంతోషపడి హాగుడుతా వుండగా అప్పుడు గడబిడ చదివినవాడై ఇందులో విశ్వ
యంగా వుండిన అర్థం యధార్థంగా చెప్పుతాను. ఓయి రాజా యనిచె — — ప్పుడా

B.37. ప్పిన నారాయణుడు, చాళుక్యవంశం వారులో గడవచ్చినయెను క్షేమమే నిమిది కోట్లద్ర
వ్యము సింహాసనం కింద వున్నది, ఇంక సంశయయుండుకు తవ్వించవుని ఏకన్ను
లకు నే మనస్సుకు సరిపడేటట్లుగా నేను వుండ చూపుతాను, అని చెప్పినందున సరాబువ
హాసం లోపపడిన వార్తై ఆత్మారామందే కామాటోలు పిలుపించబైన వుండేరాయితోయు
చితవ్వించిన నారాయణుడు, అప్పుడుధనం తొమ్మిదికోట్ల సతప్రభయుంత్తని చప్పవలశనది-
సూర్యుడు వచ్చి అకటా పుట్టినట్లుగా నున్ను, కుబేరుడు దాపెట్టిన నవనిధుల వెలెనున్ను, మెరుప
శ్రుతం పుట్టుతున్నదో అని ఈప్రకారం మహాప్రకాశమానమైవుండెను, అప్పుడు రాజు ఆద్ర
వ్యం చూచి ఆర్చర్యమైన ఆనంతర్యకరమైవ్వుండగా సభయందు అంతమంది చేతులు జోడిం
చుకొని ద్రవ్యం చూస్తా ఇది మహాచోద్యము అని పరశప్పుడు మధురోక్తులతో బసవే
శ్వరుణ్ణి నుతియిస్తా వుంటిరి, అప్పుడు బసవేశ్వరుడు చిరునవ్వు నవ్వుతా వుండిన నారా
యణు ఆ సమయమందు సింహాసనంయందు వుండిన ద్రవ్యం తీసియిచ్చెసమయమందు
బసవేశ్వరుని కరస్పర్శన మాత్రం నుంచి దేవతలిపిలో వ్రాశిన ద్రవ్యానికి నూరంతలుగా ద్ర
వ్యం అధికమయినది ఆయను, లక్షసంఖ్యలతో అధికంగా పొంగిన ద్రవ్యాన్ని బిజ్జలరా
యుడు చూచి చోద్యపడి శిరస్సు అల్లాడిస్తా ప్రతిలో వేచిని ంచి మంత్రిసమూ
యంలో వుండే బసవేశ్వరుణ్ణి ఆలింగనం జేశి శిరం మూర్ధ్న చేశి స్తోత్రం చేశితో
చేతులు జోడించుకొని పురుషుడు మర్త్యలోక మనుష్యుడు కాడు, యుగాంతర
ములయందు వుండేవారికి మొదలు పురుషుడున్ను, ఇటువంటి మహానుభావుడుగను
క మమ్ము ఉద్ధరించేటందుకు వచ్చినాడు, అని ఈతని భావంలో సమస్తజనములు వు
ట్టును, ఈతని దృష్టి నుంచి పాపాభువనములు ప్రకాశమౌను, ఈతని హస్తస్పర్శ
నం నుంచి సంపత్తున్ను వర్ధనం అవును, ఈతని వాచస్ఫూర్తిన్నీనమునుంచి

నమస్త్రేణి అవును. 2.3. రెండు, మూడు, 3.4, మూడు నాల్గుతర్వాత, 4.5, నాల్గు
అయిదు, 5.6 అయిదు ఆరు, వెరశి ఈప్రకారం చితరణాద్వైర్ణవిద్యా/దైవంబు
లలో సురవమహాజ, వజాజ్ఞా, రుద్రులచరితంబులకు ద్వితీయంతంబుగా సత్ప్రు
B.38 షరూపంబుగా ఇక్కడికి రక్షించేటందుకు బసవేశ్వరుడు వచ్చినాడు. అప్పుడు ధ
రణీపతి అయిన బిజ్జలరాయుడు, సమస్త వినియోగాలవారూన్ను, పురజనంబు
లున్ను. అంతమంది కీర్తిప్రస్తుతించి బొబ్బ్రమని రాజులు అప్పుడు బసవమంత్రిని పిలిచి
మన్నించుతూ 1 పండెండుమంది మహామాత్యులైన ప్రధానులలో ఉత్కృష్టుడని వి
శిష్టు అయిన గద్దె మీద కూర్చోపెట్టి, సుకుచరాంబరమున్ను, నానారత్నాభరణములు
న్ను, ఆదరణలో ధరియింపజేసి సత్కరించి అప్పుడు బసవేశ్వరునితో రాజు అనినది ఏమి
మంటే, ఈధరణికిన్ని, ఈ ఆబాల సామ్రాజ్యవిభవమున్ను మునకు, రాజువు నీవే. అది
కాక నా ప్రాణమునకుకు తోడు నీవే, కాబట్టి యీనన్ను ఉద్ధరించమని ఆయి బసవ
రాజా అన్ని కార్యములకు నిన్ను నమ్మినాను, అని చెప్పిన రాజు మాటలకు బసవరాజు
అనినది. 18 పద్ధాలు వనములు సంరక్షణ చేసే సాంబశివునికి నన్ను రక్షించే
దియంతటిపని. అయితే చెప్తానువిను. శివభక్తులయందు భయంలో నేవుండిన
ట్టు అయితే నే ధారుణి పాలించేదియంతటిపని. చతుస్సముద్రాలు కొత్తంటైన భూమి
ని పాలించే భారం నన్ను కూడినది. అన్ని, ఈ ఒప్పు భారంబుగా రాజుతో చెప్పినందు
న రాజు అనినది. తరులయందు కల్పవృక్షమున్ను, గిరులయందు కనకాద్రియు
న్ను, రత్నాలయందు చింతామణిన్ని, ధేనువులలో కామధేనువున్ను, వరి అముఖా
బలదేవతలలో శంకరుడు వుండినట్టుగా బసవేశ్వరుడు ఈ మంత్రుల మధ్యన
యందు తేజస్వి అవై వుండుమని స్తోత్రంచేశితిరి అనేకమైన మణిభూ

యిచ్చి. నిరంతరం ఆనందం లోకూడిన మనస్సులో బసవేశ్వరుణ్ణి స్వామి కి పంపించెను
అప్పుడు బసవేశ్వరుడు ఇక్కడ శివగారి సాంతంగా సంతోషం తో తాను వచ్చిన మా
మ అయిన బలదేవ మూర్తమని విస్తారమైన స్వగ్రహంబు ప్రవేశించి. అక్కడ తాను రాజధా
నిఅయి వుండి సమస్త విని యోగములు వారి లోన శివకేళి వినోదానంద సుఖములో వర్ధ
B.39 మానవ ఆయిశ్వరుడై బిజ్జలరాయణి ఆ బలరాజ్యంబు ఆనందంలో పరిపాలిస్తా అపా
రమైన కీర్తిలో సంతోషంబులో ముందర తాను నటింపచే ప్రతిజ్ఞ చేశినది ఇది యెట్టు
వంటిది అంటే వ్రాస్తా. నిరంతరము న్ను శివరాత్రి వేవేనే ఉత్సవం చేసేది భాషతప్పు
టుంటే. అంగం మీద లింగం ధరించి భక్తుల చూచి తే శివునివలె చూచేది భాష త
ప్పుటుం౩. శివ ఆయుక్తుల ఎల్లలు తప్పులుపట్టక వుండేది భాష వప్పుటుం౪. భక్తుల
లోకులాలు యేమి అయినాంటుంచకయుక్కువ తక్కువయనక వుండే భాష వప్పుటుం౫.
నాదగ్గర యేమి వుండె నా భక్తులకు వంచనచెయ్యక యిచ్చేది భాష వప్పుటుం౬. నేను భ
క్తిచేస్తా నయియున్నమని శివున్ని అయినా అదితెదివేదు అనే భాష వప్పుటుం౭. భక్తులయె
పదార్థం అది గిచావేదు అనేది నాస్తివచనం వేనిది భాష వప్పుటుం౮. ఇస్తాను అనియు
య్యనక పోనిది భాష వప్పుటుం౯. నిరంతరం జ్ఞాపకశక్తిలో మరుపులేక ఆప మాన
మైన మాటలలో అందరితో మాట్లాడేది భాష వప్పుటుం౧౦. అనిన మాట ప్రకారం
నటింపచేది భాష వప్పుటుం౧౧. పట్టిన వ్రతం వం టికార్యం విడువక వుండేది భాష వ
ప్పుటుం౧౨. భక్తుల మనస్సు ప్రకారం నటించే భాష వప్పుటుం౧౩. అచలితంగా భక్తు
ల దాసోహం నిరంతరం నటించేది భాష వప్పుటుం౧౪. సంతోషంలో స్వప్నంయందు
అయినా శివుణి కిభక్తియందు వోడేది వేదు భాష వప్పుటుం౧౫. భక్తులైన వారు యేమిచేసి
నవారిదే జయము చేసినవారికి శరణు అనేది భాష వప్పుటుం౧౬. పరస

పరసంహారం చేసేది భాష వట్టుటయు ॥౭॥ కాపట్యం లేని మత్సరం లేని వున్న వుండే
పరవాదుల యన్నటికి లాయిన అపజయము చేసేది భాషవట్టుటయు ॥౮॥ సాంబశివు
ని నిందించే వారిని నలచి విడిచే భాష వట్టుటయు ॥౯॥ వారి భక్తుల డెదాశసందేశ
అనిన పలుకులు నాచె వులందు వినని భాష వట్టుటయు ॥౧౦॥ శివభక్తులయందు
కూడా నే కలశియుండేది భాష వట్టుటయు ॥౧౧॥ నిరంతరం శివగణాధీశ్వరుల యొక్క
ప్రసాదం భుజియించడమే కాని ఇతరమైనది భుజియించడం లేదు అనే భాష వట్టుటయు
॥౧౨॥ భక్తులైన వారు నన్నేమేమి అని నానా విధ రుద్రైత్వరం యిన్నదుక వుండేది భాష
వట్టుటయు ॥౧౩॥ జంగం మూర్తుల చూచితే సాక్షాత్ లింగ మని తెలుసుకొని వుండేది భాష
B 40 వట్టుటయు ॥౧౪॥ నరులను యేమి అడగనిది భాష వట్టుటయు ॥౧౫॥ భక్తులకు శరణు చేసి ఇ
తరులకు యీరాచేతి లోన శరణు యియ్యనిదే భాష వట్టుటయు ॥౧౬॥ భవౌషుములకు
కలక యుండేది భాష వట్టుటయు ॥౧౭॥ షడింద్రియములకు లోబకడక జయించి వుండేది భా
ష వట్టుటయు ॥౧౮॥ అవిచారమైన కరుణాది గుణములు యిచ్ఛయించిన దానికి అంగీకా
రం కాక వుండే భాష వట్టుటయు ॥౧౯॥ శివుని యందు దృఢభక్తి విస్తారం చేసే భాష వట్టుటయు ॥౨౦॥
ఈశ్వరాచారమైన మతములు వర్ధమానం అయ్యేటట్టు చేసేది భాషవట్టుటయు ॥౨౧॥ తలద్రో
చినప్పటికి మెండె మంశివ భక్తులకు శరణు అనే భాష వట్టుటయు ॥౨౨॥ ద్వంచిన తల్లి వట్టూ
టు పెట్టినప్పటికి న్నిశివున్ని స్తోత్రం చేస్తూ వుండేది భాష వట్టుటయు ॥౨౩॥ తాను వట్టిరి నిచెడి
కేది లేదు యెవరు అయిన చెణికి యేమి అయినా ప్రసంగించితే జయింపు చేసుక పొయ్యే
ది భాష వట్టుటయు ॥౨౪॥ ఈ ప్రకారం ప్రతిజ్ఞ చేసినది--- ముట్టించేది భాషవట్టుటయు ॥౨౫॥
ఈ ప్రకారం చేసిన భాషల మహాత్మ్యం బసవేశ్వరునికి తెలుసును కాని ఇతరమైన వారికి యే
మి తెలుసును ఇది వాఙ్మనస గోచరం అసమానమైన వర్ణత్వం పెంపు, హైర్యం

పెంపు వివేకమైన విగణుతింపయు వృరికి అసాధ్యం యని యీభూమియందు సార్వత్రాజ్ఞ
భక్తుండని అంతమంది స్తోత్రం చేస్తా వుంది. ఈప్రకారం దినదినానికి నియమాచారము
లు వర్ధమానం అవుతా వచ్చెను. ఈవర్తమానం అన్నిరాజ్యాలవారు భూరుచ వినినవా
రై బసవేశ్వరుణ్ని దర్శనం చేతాము అని ప్రయాణమై వస్తావుంది. ఆ దినది. వీరశైవమతము
లకే నియమాచారములు నడుపుతారంటే అని వచ్చేవారు కొందరు. కేవలంబు ప్రకాశ
మానం అయిన దైవీక భక్తులతో పూజిస్తారు అని కొందరున్ను, కర్తృత్వ భవ్యత్వాచారం దురు
శ్వర వర్తితు బసవేశ్వరుడు మనుజ మాత్రుడు కాడు. అని యీప్రకారం అనుకొని వారి
నుంచి సంపూర్తిగా పూజ చేయించుకుందాము అని అనేకమందిన్ని, బసవేశ్వరుణ్ని చూ
చితే చాలు పునీత గుణములు మాకు వచ్చేని ప్రేని ఆతురత్వంతో గమనం చాయము వస్తావుంది
రి. కొంత మంది బసవేశ్వరుడు అనే తీర్థయాత్రకు తల్లి తీర్థ వచ్చినట్టు గాభూమియూ నినట్టు
B.41 వేవేదివస్తావుండే వారు కొందరు. ఈప్రకారం వస్తావుంది గజముల మీద నున్ను, తురంగ
ముల మీద నున్ను, ఆందోళికంబల మీద నున్ను, రథారూఢులై కొందరు. ఈప్రకారం
విస్తారంగా వచ్చే వారు కొందరు ప్రకటమైన రుద్రాక్షలక్షణమైన గురుపూజకులు వర్ధనులు కొం
దరు. మంగళతరమైన భస్మాంగ లేపనులు కొందరు. వస్త్రావేష్టిత జటాధారులు కొంద
రున్ను, ఉత్తమాంగంయందున్ను, కక్షయందున్ను, కలస్థలముయందున్ను, గ్రీవంయందు
న్ను, ఉరస్థలంయందున్ను, ఇటువంటి స్థలములయందున్ను, లింగధారులై వచ్చే వారు కొం
దరున్ను, ఉత్తమోత్తమమైన యతీశ్వరులు కొందరున్ను, విశేషమైన చిత్రవస్త్రాలతో వృంద వచ్చే
వారు కొందరున్ను, సుసీలో పాత్ర చరిత్రలు కొందరున్ను, అనంతమైన ఇతర పాకావర్జితులు
కొందరున్ను. పరమలింగాంగ - సులలాంన్ను, శివలయ్యుక్తులున్ను, భవిజనంతో సమాచార
సంభాషణ సదా సంపన్నమైన వారి లోకూతక వుండే వారు కొందరున్ను, నిరవధిక...

గనిష్ఠాసురుచి కేంద్రియులు కొందరున్ను, అమల చిదానంద మూర్తులు కొందరున్ను, ప్ర
చ్ఛన్న లాంఛనులు కొందరున్ను, సలాంఛనులు కొందరున్ను, మానవమంత్రులున్ను, మాను
లున్ను, స్వచ్ఛమైన వాను భావం మనస్సుకు యిచ్చియుండే వారు కొందరున్ను, దానవంతు
లున్ను, గాయకులున్ను, నటులున్ను, నవరసాలంకారం తెలిసినవారున్ను, వేదతపం
లో దిట్టమైనవారు కొందరున్ను, వేదభాష్యాలున్ను, ప్రమాణ తత్వజ్ఞులున్ను, సకలవి
ద్యానిపుణులున్ను, కవులున్ను, చదివే వారున్ను, తర్కవాదులున్ను, వాక్పటుత్వంవారు
న్ను, అంగ, మాళవ, సింధు, సింహళ, గౌళ, గూర్జర, సౌవీర, మగధ, పాంచాల, మత్స్య
కురంగ, వంగ, కళింగ, గాంధార, ఆంధ్ర, తురుష్క, కురు, నేపాళ, కుంతల, కకుశ
బర్బర, చోళ, పాండ్య, కుళువ, మలయ, మళయాళ, కర్ణాట, చేర, కొంకణ, పల్లవ, సం
మోర, బాళింద్ర, ద్రావిళ, కాశ్మీర, బాహ్లీక, భోట, భూరకాంభోజ, కంభోజ, సూరసే
నయన, వరాళ, కర్పర, పారశీక, కేరళ, మొదలైన ఛప్పన్నరాజ్యాలు జంగమమూర్తు
B.42 లు అనేక భక్తులు యెక్కడ చూచినా నగ్గరలో తండోపతండంబులుగా భూమి అంతా వ
ట్టుతట్టుచేసినట్టు గాసంభ్రమములో వస్తా వుండి యీ వర్తమానం బసవేశ్వరుడు చెవిన
పాటి, పట్నం యందు అన్ని బాజారులకున్ను సూత్రిలో అలంకించి, ముత్యాల తోరణం వేలవే
యించి, చూతపల్లవ మకర తోరణాంబులున్ను, మకర తోరణంబులున్ను, ముత్యాల తో
రణంబులున్ను, జాతమణుల తోరణంబులున్ను కట్టించి ప్రకాశమానంగా నంది ధ్వజ
ములున్ను, పతాకసముదాయం యందు వృషభం లో జెండాలున్ను, శ్రీప్రకారం మొత్తానికేతనా
లసముదాయమునకు ఇంబరం కప్పిన దండలున్ను, గొడుగులకున్ను, ఛత్రాలకున్ను, ధవ
ళాతపత్రంబులున్ను, చామరంబులున్ను, శ్రీప్రకారం నిండి అనేక వాద్యంబులున్ను, న
ట విటగాయకులకే ఖరలున్ను నవ్వుబడి వుండేటుటువంటి వాద్యంబులధ్వ

ఘూర్ణిల్లుతూ వుండెను, ఆకాలంయందు సజ్జనభక్తియొక్క ప్రచారకుడైన బసవేశ్వరుం
డు చమత్కారంగా తానుపోయి భక్తులకోటికి తానుయెదురుకొని మంగళతరమైనయి
భక్తులచూచి మనస్సుసంతుష్టుడై తాపహంతో హంగిహంగి సవినయ జయభక్తితోలింగ
భక్తాంగుల పాదములకు సాష్టాంగదండప్రణామంబుజేసి జంగములయొక్క పాద
ములపరాగంయందు తానుపొర్లిపొర్లి వంత్తెటు అప్పుడుఆభక్తులకరుణారసం అనే
వర్షంయిలాబసవేశ్వరుని విలాదమురిసెను. అప్పుడుముద్దగాతడిసినవాడైశివగణా
శ్వరులపాదోదకంనుంచి వారలాదిత్రి ప్రభక్తుడైన బసవేశ్వరుడు మహోత్సాహం తోఁ
తోనగణాశ్వరులశివంయందు వుంచినవాడై వీరభక్తితో వారి పూజచేసి వారిప్రసాద
సేవనకు యిచ్చయించి వచనాల్లయందు అనేకస్తోత్రంచేసి గాంధర్వస్వరంతో పాడి
పాడి దరహాసితముఖంతో చూచిప్రీతితో వుండబడిన అత్యంతపరవశుడైవచ్చిన
భక్తులు అందరిని పిలుచుక తమగ్రహానికివచ్చిన వారు వారు అడిగినయిష్టార్థంబులు
43. యిచ్చితృప్తిజేసి వారికిదండప్రణామంబుచేసి అప్పుడు శివతత్వార్థప్రసంగముల
తో వుండి అపరిమిత మరసంతో తృప్తులయికావలసినవారికి హేమాదిరత్నంబుల
తో సంతోషభరితుల చేసి కామినీ అపేక్షవుండేవారికి స్త్రీలను యిచ్చి అమలబు
ద్ధితో వారిపూజచేసి రాజోపచారం కావలసినవారికి యిచ్చి భక్తితో వందనం
కావలసినవారికి వందనపూర్వకంగా తృప్తిచేసి సేలవంత్తులైనవారికి సేలముప్రకారం
ముగించిపిస్తూ బసవేశ్వరుడు లోలచిత్తంతో భక్తితో రాజ్యంబుపాలిస్తూ జంగమ
మహాత్ములు వుండినస్థళమునకు అనేకవిధములతో అన్నములున్ను షడ్రసోపేతంగా
కూరకాయలున్ను, పచ్చళ్లున్ను, అప్పంపండులున్ను, కావళ్లకుపెట్టి అవి మోయి
చి వారు వుండిన స్థళమునకు పంపిస్తూ వుండెను. పరిపరి విధములుగా

ములయందు శారాంగనలలో భోగిస్తా వుండే పన్నెండు వేల మంది జంగ
మమూర్తులకు కావలసిన పదార్థంబులు యిచ్చి తృప్తుల చేస్తా వుండెను. ఈప్రకారం
జంగమమూర్తుల గణన పెట్టేటందుకు శివునికైన అసాధ్యం. అటువంటి భక్తులు యీబ
సవేశ్వరుని చేత పూజ చేయించుకుంటూ సుఖోపజీవులై వుండె నదినే మాలవారు గో
వృషారోష్టములలో వుండే వారు ౧౨౦౦౦, శాల మింగటలో వుండే వారు జరమూర్తులు
౧౨౦౦౦ ఘట్టి పాలలో వుండే వారు ౧౨౦౦౦, పంచామృతం వారు నిక అభిషేక దివ్యరసితా
మత్రశించే వారు పన్నెండు వేలు ౧౨౦౦౦। ఘట్టి పెరుగు భుజియించే వారు ౧౨౦౦౦। పెరు
గు మీగడ భుజియించి వుండే వారు ౧౨౦౦౦। ఘట్టి దివ్యామృతం భుజియించే వారు ౧౨౦౦౦। స
ద్యోఘృతం పలుచశాకాచన ద్రవించే వారు ౧౨౦౦౦। పదులచెలిమెల ఉదకంలో వుం
డే వారు ౧౨౦౦౦। బూటి ములపరమాన్నం అప్పంపములలో వుండే వారు ౧౨౦౦౦। కట్టు
మండిగలలో వుండే వారు ౧౨౦౦౦। రమ్మోద్ది గెలలో అనితని లుపడు గారలలో ని
మం వుండే వారు ౧౨౦౦౦। పొలుండ్లు, లడ్డువులలో వుండే వారు పన్నెండువేలు ౧౨౦౦౦।
44 కల్లి సకురిలో వుండే నియమధారులు ౧౨౦౦౦। షడ్రసద్రవ్యములు భుజియించే వారు
౧౨౦౦౦। ద్రాక్ష ఖర్జూర అమృత ఫలదాడింబ ఫలములు ఇక్షుకదళి మొదలైన ఫల
ములు పుచ్చుక వుండే మోక్షార్థులు పన్నెండువేలు। దుప్పు వేవిడిచప్పిడి భోజనంవారు
౧౨౦౦౦। సకల ద్రవ్యములు విడిచిపెట్టి భిక్షుకు వచ్చే వారు ౧౨౦౦౦। ఈప్రకారం అంత్య ౨౧౬౦౦౦
రెండు లక్షల పదారువేలు. ఇదిగాక అమల జంగమమూర్తులు భూరిభోజనం వారు
లక్షా తొంబై ఆరువేలు ౧౯౬౦౦౦। ఇదిగాక బసవేశ్వరుని పంక్తిభోజనం వారు వీరమహే
శ్వరులు ౩౬౦౦౦ ముప్పై ఆరువేలు. ఇదిగాక శారాంగన స్త్రీవాములయందు రతియిచ్చి
యించి వుండే వారికి కావలసిన పదార్థంబులు నడిపిస్తా వుండె

౯౬౦౦౦। ఇందుకు వెరశి ౪౬౦౦౦౦ నాల్గులక్షల అరువైవేల జంగమమూర్తులకు ప్రతిదినం
ఈప్రకారం నడుపుతూ నిరంతరం నియమములు చెల్లిస్తూ వుండెను। ఇదిగాక ప్రతిది
నం అనేక జంగమ మూర్తులు వచ్చిపొయ్యేవారున్ను, వారికి కావలసిన యిష్టార్థా
ంబులు తీరనకు అసాధ్యమైన్ని యిస్తూ వుండెను। ఈప్రకారం నిరవధిక మహోత్సవాల్తో ఆర్భా
టాలై స్వర్ణభూమి దాన సాభరణాదైన వస్త్రము పేరుస్వరులకు ఇష్టార్థంబులు యిస్తూ
విజ్జలరాయణి వద్ద యీబసవేశ్వరుడు దండనాయకత్వం అనిపించుక రాజ్యం
బు పాలిస్తూ సుఖంగా వుండెను। శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ జయము॥— — — —

— ॥శ్రీ బసవేశ్వరునికి అక్కనాగలాంబికె కొమారుడైనచన్న-

— ॥బసవేశ్వరచన్నదండనాయకుని జననకథా వృత్తాంతము॥ —

కల్యాణం యందు డోహరకక్కయ్య అనే భక్తుడున్నాడు తోళ్ల తిత్తులు కూర్చేవాడు
డోహరకులం యందు పుట్టియుంచి తన పూర్వకర్మం ఖండించి విడిచి వీరశైవదీ
క్షయుండు పడి, లింగ జంగమ భక్తియుంచేస్తూ నిరంతరంభావమూర్తి అయినా
B.46 ర భక్తుల చూచిన చోట దూరంనుంచి చేతులు జోడించుక నిలిచి వెంకలి వెంకలి
బందినేను। బసవేశ్వరుని చూచిన చోట చేతులు జోడించుతా వుండగా నేను హీన
కులం డోహరవాణ్ణి అని వారగా పోతూ వుండగా, బసవేశ్వరుడు అనెను, డోహ
రవాణ్ణి అనక కక్కయ్య అనెను. అంతే జాతి అయిన చెన్నయ్యను న్ను, రజక జాతి
యైన మడివాళయ్య మాచయ్యగారున్ను, సెట్టి అయిన సకలాల సెట్టిన్ని, ఇటువం
టి వారి కులం యందు కూడా నా నన్ను ఉత్తమకులం యందు ఉద్ధరించినవాడవని
ఇటువంటి కష్టపు పలుకులు అనిరి. కూడల సంగమదేవాయని ధ్యానవచనం బసవ
న్న చాటిన వాడైన కక్కయ్యగారి ప్రసాదం నాకుయున్నటికి సాధ్యం అవునోయని చూస్తూ

ట్టుక వుండగా వకానొక దినముయందుకకలయ్యగారి శ్రీపాలంలోనుంచి పిపీలికంప్ర
సాద సంబంధమైన వక్క మెతుకు తీసుక బయటికి రాగా అది బసవన్నగారు చూచి ఆపి
పీలికానికి చాకెలార వేశి ఆ మెతుకు విడిపించుక తన ముఖంటి చెరుగున కట్టుక ఆపి
పీలికానికి రుద్రత్వం యిప్పించి ఆ కలయ్యగారి ప్రసాదం తీసుక పొయ్యి ఆ కలనాగలాం
బికెకు యిచ్చినందున ఆ షుణమై ప్రసాదం నాగలాంబికె శేవించెను. ఆ ప్రసాదప్రభా
వంనుంచి ఆ కలనాగలాంబికెకు గర్భం బయిలుదేంన్న బసవన్న అనే గురుమూర్తి ఆ
యీ ఆకలనాగలాంబికెగర్భంయందు ఉదయించి బసవన్నగారి లోకప్రదేశం అప్పూరి
కలదండనాయకులు అని పేరుకల్గి, భక్తులకు మహానుభావం అయిన మహోత్సాహం
శ్రేష్ఠులయినట్టు వుండెను. ఇట్లాడక కలయ్య అనే భక్తుడు యీ బసవన్నకు పైపట్టి మాళ
వదేశంరాజు దగ్గర సంబళానికి చాకిరీ వుంట వచ్చిన నాయకంతో జంగములచా
సోహం చేస్తా శివనింద వినరాదు అనే భావములో వుండగా వకానొకదినముయం
దు ప్రతాపరాయణి గుడియందు వైష్ణవాచార్యులు విష్ణుపురాణం చెప్పుతా వుండగా
వారి అయిన విష్ణువు కూర్మావతారంతోను సముద్రంయందు హొలాడినందుచేత సప్తస
ముద్రములు యేకమాయెను అని చెప్పిరి. అందుకు కల్లయ్య అనినది, అటువంటికూ
ర్మావతారాన్ని శివుడు సంహరించి ఆ శిరస్సు - తన మాలికంయందు ధరియించి
B.46 నటువాడు అని చెప్పరాదా అనెను. విష్ణువు నరశింహావతారుడై హిరణ్యకశి
పు అనే రాక్షసున్ని వధచేసి ~~...~~ రక్తపానంచేశెను అని వైష్ణవులు చెప్పిరి గనుక అం
దుకు కల్లయ్య అనినది. వీరభద్రేశ్వరుడు నారశింహున్ని సంహారంజేశి ఆతనిచ
ర్మంకప్పన వాడై ఆతని ముఖం కేశిఖి ముఖం అని ధరియించిన వాడు అని చెప్పరాదా
అనెను. హరియు దశావతారంయందు పుట్టినవాడు అని విశేషంగా వైష్ణవులు చెప్ప

న వారైరి. అందుకు కక్కయ్య అనినది. ఆప మాన్షద్దైన ఈశ్వరుండు వారి దశావతార ములు వధచేశి ఆ అవతారములు కుర్కులు ధరియించినారు అని చెప్పరాదా, ఈశ్వరుణ్ణి గూర్చి విష్ణువు ఇరువైఇయిదు ప్రకారములు భజియించినట్లుగా చెప్పరాదా. ఆ పక్షపాతం బ్రాంహ్మలు యీ మాటలు వినరాదు. ఇలువంటి పుస్తకములు కాల్చరాదా అని ఆగమంతా లిని దోపోర కక్కయ్యగారు ఆ బ్రాంహ్మళ్ళను ఈ లెటూ హోడిచెను. అప్పుడు యీ వార్త బిజ్జలరాయుడు విని కక్కయ్యను పిలుపించి యీ ప్రకారం విప్రుళ్ళను అన్యాయంగా హొడవ వచ్చునా అనెను. అందుకు కక్కయ్య అనినది శివదూషకుల హొడువ వచ్చును అనెను. రాజు అనినది తప్పు లేనిదే వారిని హొడువ వచ్చునా అనెను. శివదూషకత్వం చేశిన దినిశ్చయం అయితే అతనిదేహంయందు పురుగులు పడినదే సాక్షి. లేక పోతే ఆ శవం పుణ్యవంతంగా వుండేదే గురుక్కు అనెను. వారి వారులు యిద్దరు వట్టూటే అంటే వారిని హొడువవచ్చును. వాండ్ల నోట పురుగులు పడవా. ఈ ప్రకారం గురువు వచనం వున్నది అని కక్కయ్య చెప్పినందున అప్పుడు బిజ్జలరాయుడు బసవన్నను పిలుపించుక కక్కయ్యను శాంతంగా వచ్చి ఆ శవాన్ని చూచేవరకు అతని దేహం అంతా యీక పురుగులు అయి వుండెను. ఆ బిజ్జలరాయుడు చూచి ఆ విచిత్రమునకు కక్కయ్యనుకోలించి నమస్కారం చేశి అర్చింపించెను. బసవన్న మొదలయిన ప్రమథగణాలు తమభక్తం గ్రహమునకు పోయిచున్నంగా వుండిరి. ఇకుడ కక్కయ్య సంబంధించి కోటికట్టె లో చాకిరి చేసెనా ఆ భీమమల్లికార్జునం అనే తమయిష్టలింగయందు భక్తసంపత్తిం సత్రియయందు విప్రమయి నిజసుఖంయందు వుంటూ వుండెను. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ. జేయును ॥

హూనపాండెరాయుని కథ॥

B.47 చోళ దేశంయందు కురువూరు అనే పట్టణం రాజు రాజేంద్రచోళుని కొమార్తె మం
గాయకరశియు, మధురయు రాజు కూన పాండ్య- జయమునకు వివాహం అయ్యెను
వుదో శైవం శివభక్తురాలు బాంధవులని, శివభక్తి ఆచరిస్తా మంగాయకరశి యొప్ప
కారం వుండగా తనపతి యయిన కూన పాండ్యరాయుడు జైనమత్తైదైవంశ్రవ
ణులే తన గురువులని జైన సమయస్తం మత్తైవదుస్తూ వుండగా మంగాయ
కరశియు గారి గురువు అయిన పిళ్ళైనారు చోళ మండలమునకు వచ్చినా
రు అని విని పాండ్య మండలానికి కులస్వరుడైన తన మంత్రిని పంపించి, తిరు
జ్ఞాన సంబంధుడైన పిళ్ళైనారును సంతోషంబుతో పిలుపించగ వృత్త
సంది అనే (శ్ర)వణ ముఖ్యులు చేసి వప్రతిజ్ఞలు చేయించి మధురకు వచ్చి జైన్న
వాదం గెలచెను అదియెటువంటిది అంటే కూన పాండ్యుని భార్య అయిన
మంగాయకరశి నిరంతరం జంగములకే వజ్జో సేదికూన పాండుని గురువు జైనశ్ర
వణులు విని తమ పెద్దని మిది వేలు ౧౮౦౦౦ జత గూడి వచ్చినా వుంచైటవచ్చిరి
గి వుండగా అపుడు రాజు అయిన కూన పాండ్యరాయుడు విని వారి దర్శనానికి పో
యి దండప్రణామం చేసి విన్నవించ నంతట అప్పుడు శ్రవణులు చెనది, దంపతి
సహితంగా నమస్కారం చెయ్యవలసినది. భార్య వుండగా వొవ్వరుడే దండం పెట్టినదియు
క్త్రము కాదు గసంమతం కాదు, నీ భార్యతో కూడి నమస్కారం చెయ్యుమని చెప్పిరి. అప్పుడు రా
జు ~~అయిన~~ తన భార్య అయిన మంగాయక్కరశిని గారిని పిలపించినంతట యీ కౌతుకం
తెలిసి బదులు ఉత్తరం యిచ్చినది యేమంటే, శిరస్సు వుండగా నడుముకు పాద
ములకు పట్టం వున్నదా. రాజు వుండగ తర్వాత మేము రావచ్చునా రాదు.
B.48 కాబట్టి మీరు మా వద్దని చెప్పినంతట్ర వారు వచ్చి చెప్పిరి. అప్పుడు ఆ జైన

తెలిసి చూస్తిరా అని తమలో తాము విచారించేసిరి రాజు విన్నపంలో స్వహస్తికాకారా
స్థానములో వుండేసవ వస్తువులు గురువులు వచ్చినారు అనిన నమస్కరించేశిరి. అప్పుడు మం
గాయకర్తెశిరాక వుండినది చూచి తమ మనస్సులో యెందుకు క్లేశం చేసుకరా రాజులో చెప్పిరి.
నీపతి అయిన మంగాయకర్త జంగములకు సేవ చేస్తూ వున్నది. అని వింటిమి ఇది నిశ్చయమా
అని అడిగిరి. అప్పుడు రాజు బహు కోపం చేసుక త్రివిజ్ఞాని సంబంధులైన పిల్లనయినా
రు పిలిపించి వచ్చి గుడిలో తన భార్య వుంచి వుండగా ఆ గుడి లింగాలయము నకు కాష్టం
పేర్చి చిచ్చుపెట్టించెను. ఆ గుడిలో చిచ్చు దహించి గుడి వున్నవారు మన్నుయ పుట వేవేవ్వం
తిరి. అప్పుడు త్రివిజ్ఞాని సంబంధులు యీ చిచ్చుకు చెప్పిరి గదా నీవు పోయి రాజు వద్ద యీ
మందు బ్రాహ్మణులకు వేధ చెయ్యమని చెప్పి పంపించిరి. అప్పుడు ఆ చిచ్చు పోయి రాజు శరీ
రంయము అందు బ్రాహ్మణుల ఉపద్రవం చేస్తూ వుండగా ప్రత్తవలు వేళ్లు మొదలైన మందు
లూను. మంత్ర తంత్రములలో మంత్రించి చేతనిలువక బహు బాధ పొంది ప్రాణాంతి
కం అవుతూ వుండగా తన సతి అయిన మంగాయకర్తెని పిలిపించి చెప్పెను
గదా. మా గురువులను చిరయే గుణాంకావేదు. మీ గురువు నుంచి ఆయనా ప్రా
ణం నిలుపుకో అనిద్దైన్నా విడిచి చెప్పనంతట అప్పుడు మంగాయకర్తెశి తాను పోయి
విన్నవించి తాను గురువై అయిన త్రివిజ్ఞాని సంబంధుల పిలుచుక వచ్చి ఆదు
గదుగకు గద్దియ కూర్చో పెట్టి మీ దయ ప్రాణంబు నిలుపమని విన్నవించనంతట
అప్పుడు త్రివిజ్ఞాని సంబంధులు అంతఃకరణ వచ్చి పాదంలో దిగతీసెను. అప్పుడు రాజు
కు అర్ధశరీరం శాంతి ఆయెను. కాదువ అర్ధశరీరం మీ గురువులైన జైనులు శాంతి చెయ్య
వలసినది అని చెప్పినంతట జైనులు తమ కుంచెలు తట్టలు దిగతీసెనందున మరిన్ని
B.49 చ్చు ఆయెను. అప్పుడు రాజు వీరి చేత కాదు మీరే పూర్ణ దయ చెయ్యమని త్రివిజ్ఞాని

సంబంధులకు చెప్పెను. అప్పుడు వారు నిలిచిన అర్ధశరీరానకు తమ పాదము నుంచిరి. తత్క్షణం
తట హర్ష్యం గొమ్మెల్ల శాంతి అయినది. రాజు చూచిన చమత్కారం చేసెను. రాజు గురువులయిన
శ్రమణులు మనస్సునందు దూషణచేసుక ఇది ప్ర --- దం మాదేమి -- మంత్రం మిరాము
చూడవలెను అని మంత్రంతో చల్లి వ్రాసి పారేసినది లో వేసినందున తమ కుటిల మంత్రతం
త్ర) ములచే ఆ నదియందు మునిగిపోయెను. త్రివిజ్ఞానిసంబంధులు వ్రాసిన చిటి
ప్రణావస్వరూపంగా నిల్లకు ఎదురుతెచ్చి పోయి సోమేశ్వర అనే లింగం ఆలయము జూ
చ్చెను. ఆ మహోత్సవం జైనులు చూచి వారిని పిలిచి, అప్పుడు త్రివిజ్ఞానిసంబంధులు అనిరిగ
దా ఇవి అన్ని ఆయను. రాజు ఏ పున్నపుండే గూనిచక్కగా చెయ్యుమని చెప్పినంతట ఆశ్రమమైన
జైనులు ఇది శరీరంతో పుట్టిన గూని యవ్వరి మంచి కాదు అని తెలుసుక అనిరి గదా, మాచే మం
చి కాదు మీరే చక్కచెయ్యవలసినది అని చెప్పిరి. అందుకు త్రివిజ్ఞానులు అనిరి గదా మా మంచి
చక్కగా అయితే మీకు శిష్యులము అనిరి. అప్పుడు శ్రమణులు అనిరి గదా పృథ్విలో వచ్చిన గూ
ని పోయినది వుంటే వారాలో ఉన్నారు శ్రేష్ఠులైన మాళ సంఘములు అన్ను, సేవకులున్న,
కోమాళ్ళున్న, యతులు అన్న, కూడి ౧౦౦౦ పట్టిన్ని వేలు. అంత మందిని మా తకవెయ్య
వలసినది అని చెప్పినందున ఈ మాట ప్రమాణం అని రాజు సమ్ముఖం యందు పత్రికెలు వ్రా
సి ఇవ్వమని చెప్పినంతట అదే ప్రకారం ప్రతిజ్ఞ పత్రికెలు వ్రాసియిచ్చిరి. ఆ కాలం యందు
ఇనుముకు పరుషం శోకితే బంగారు అయినట్లుగా త్రివిజ్ఞానిసంబంధులు ఓం న్నమ
శివాయ అని రాజు హృదయం యందు తన్నినంతట గూని పోయి కూన పాండ్య
దే- -- -- సౌందర్యపాండ్య అనే నామం ఆయను. అప్పుడు రాజు -- మహా
హా మచ్చి ము వారో కారణమహిమలు అని తెలిసి, శ్రమణులు అయిన జైనులు వ్రా
సియిచ్చిన పత్రికె అబద్ధం అయినందున అప్పుడు రాజు కంమ్మర వారి

౧౮౦౦౦ పద్దెనిమిదివేల సూలాలు చేసి తెమ్మని చెప్పగ మంత్రి అయిన కులశేఖరయ్యకి
ఆ కారణ వాణి ముందర అనాగతం కార్యం వున్నది. పద్దెనిమిది వేల సూలాలు చేయించి వుంచమ
ని చెప్పి వుండగా అన్ని సూలాలు చేయించి తరువాత సముద్రములో వేయించి వుండగా ఆ సూలా
లు యీ మంత్రి యొక్క సంతతి వారు ఆ సూలాలు తీసుకవచ్చి జైనులు ౧౮౦౦౦ వేలకు సూలాలు వేస్తా
రా గా హోగాని తిరస్కారం రెండువేలకు శివభక్తుల మాతా మునిత్రివిజ్ఞాని సంబంధుల
పాదములు పట్టి చెప్పినందున వారికి వారి - - శివభక్తుల చేసి, నిలిచె నెండు వేలసూలములకు
జైనుల గుమ్మడి కాయలు తెప్పించి వేయించెను. ఈ ప్రకారం జైనుల సంహారం చేసి త్రివిజ్ఞా
ని సంబంధులు జైనవాదం తొలగించి, మంగాయమణి తనకు వాదాలు కొత్తనపురుషుని
కి జైనాచారములు విడిపించి వీరశైవయందు ఆచరిస్తా వున్నందుకు సుఖంగా మెరు
స్తా వుండెను - శ్రీ శ్రీ శ్రీ జయము॥ - --

- ॥అనుమిషయ్యకు సంబంధురుడు తెలుగంజిలి సందుకు కథ॥ - -.

పరతగల్లు అనే పురంయందు రాజ్యం చేసిన అనుమిషయ్య గారి వంశావళి ధారులు యెవ
రంటే, నందిరాజులు అనేవారు ౧౦ మంది, ఆ చంద్రగుప్తరాయలు అనేవారు ౧౦ పది మంది, మా
తి రాజులు అనేవారు ౨౦ ఇరవై మంది, రాజేంద్రులనేవారు ౨౭ ఇరవైయేడు మంది, బా
5| ల్యచక్రవర్తులనేవారు ౨౧ ఇరవై వక్క మంది. వీరి వంశంయందు త్రైలోక్యచూడామణి
అనే రాజు పుట్టి పరతగల్లు అనే పట్టణం మొదలయిన రాజ్యం పరిపాలిస్తూ వుండెను. అతని భా
ర్య మహాలోక మనేది వుండెను. వారి ఇద్దరి గర్భంయందు క్షీరసముద్రంయందు చింతామణి పు
ట్టినట్లున్ను, వసుధాధీశరాయుడు ఉదయించె. ఆ ప్రకారం బాలలీల పోగొట్టి, సకలవిద్యా
సాధకుడై తామలింగం ప్రసాదం వేసిది భోజనం చేసే దివేదు అనినియమం వుండగా, వట్టు
దినం క్రతుబాలం అనే ముఖ్యాన్నియొక్క బకాసురుని వనానికి - - - పోయి వుండగా, అక్కడ

గుఱ్ఱాన్ని దినిని వినోదం చూస్తా వుండగా ఆ గుఱ్ఱం మాయమాయను। అతనికి వచ్చిబయంచేత
రకు గుఱ్ఱం లేకపోయెను। అపుడు ఆకలిదప్పిక లేకా వుంటి లింగస్థానం -- లే వందున, వక్కడి
నంపరియంతరం ఉపవాసం వుండి మరుదినం అతని మంత్రివచ్చి, ఓంయి రాంయరాజేం
ద్రా. యకల తలింగం లేదు. వకల బసవన్నయిచ్చ తిరు లింగ మంత్రంయున్నది అనిచెప్పెను।
అపుడు ఆవృషభాన్ని పూజచేసి ఉదకపానం చెయ్యవలెనని వుండగా ఆ నందినీశ్వరుండు
మాయంచేనెను। అపుడు లింగం లేదు అని అతనికి రెండుదినములు ఉపవాసం వుండెను। ఆ
కాలంయందు అతనికి లోగడ వృషభం వేలె నేకమపించెను। ఆ సమయమందు వేదాశ్ముల విల
పించి ఈనందియందు లింగం వున్నదా యని అడిగినందున, ఆ వేదాశ్ములు స్వగతి వ్యాఖ్యానుసారం
మంచి వసుభ నశాంయలకి చెప్పుతా వుండెను। ఆ బసవన్న అంగంయందు లింగం వున్నది। ఆలిం
గం మధ్యంయందు త్రైలోక్య సచరాచరం వున్నది। శ్లోకం॥ లింగమధ్యే జగత్సర్వం త్రైలోక్యం
సచరాచరం। లింగం బాహ్యాత్పరం నాస్తి। తస్మాల్లింగం ప్రపూజయేత్॥ వియన్న తేగం పుతి
మంత్రం। యానిసర్వ చరాచరం। తదేతల్లింగమిత్యుక్తం। లింగ శబ్దం పరాయణం॥ అవేళ
గమం వుండగా బసవన్న అంగంయందు లింగం వున్నది। ఆలింగ మధ్యంయందు అనంత--
- - - - అండంబులు వున్నది। మరిన్ని - - - - - - - - ద్య సకలప్రమ
52 థగణాలు వుండురు। అదియేప్రకారం అంటే, ఆవృషభేశ్వరుని శిర - త్తుంయందు నా
గలోకం నాగగణంగ్గలు వుండును। జంఘయందు మర్త్యలోకం మనోగణంగ్గలు
వుండురు। నాభియందు దేవలోక దేవగణంగ్గలు వుండురు। ఈ పుచ్ఛదియందు పార్వతి
పరమేశ్వరుడు వుడురు। కొంబ్బులయందు, తుంబురు నారదులు వుండురు। గ్రాంతల్లియం
దు బారాదులు తాంవుండెలాగల్లంయందు దేవతులు పుట్టుతా వుండురు। ఇట్లు వంటి నందీశ్వ
రుడు శివునిఅంగమై వుండును। ఆశివుడే ఆనందికస్వాంగమై వుండును। అనే వేదశ్య

తి తో. చాజ్ఞలు చెప్పుదురు అని చెప్పినందున. వసుధీశరాయుడు బసవేశ్వరుని యందు విం
గం అనుగ్రహం పొంద రావలెనని శివభక్తి భావంతో సాష్టాంగ దండప్రణామంబు చేసి ఆకలిదప్పు
లు మరచి వుండగా. అప్పుడు ఆదినందీశ్వరుడే గురురూపం అయ్యి వసుధాధీశరాయునికి
ఆత్మాంతరంగ తుష్టి తొలగక వుండే వస్తువ అనే .. రూపకమైన ఇష్టలింగం చేసి దీక్షావ్రప
కరుణించి ఆ లింగం పూజించి వైరుధ్య దృష్టికు రంగదృష్టి తీసుక. అనుమిష నిరీక్షణంనుంచి
లింగం బొంచి లింగంయందు ముక్కోద పొందున ని వసుధాధీశరాయునికి అనుమి
షయ్య అనే నామం పెట్టి శ్రీ గురువు అయిన నందికేశ్వరుడు పోయెను. అప్పుడు ఆ
లింగం అర్చించి. అనిమిష దృష్టి నుంచి చూచి శరీర నపర వశం అయ్యి ఇతరేతర
భావములు మరచి, ఇరువదికోటిక జ్ఞానంతో, జంగమ స్థిత్య పృష్ఠై. ఆ బాలమైన లింగం
యందు నిశ్చయంగా వుండెను. అనుమిషదేవర అని పేరు అయెను. ఆ వీలంద వసుధేశరా
యుని వద్ద వుండిన ప్రధానులు మంత్రులు, చతురంగ బలంబులు అందరు వచ్చి. వా
రు అందరు అనుమిషయ్యమీద, శివాలయం - - - - . . . . . - - - ఆ
53 గుడి కేసేవించకుండా - - . . కే వుండి యుంచి తామ పోయిరి. అప్పుడు అనుమిషయ్యని
కి రాచకార్యం త్యాగం అయి ఇష్టలింగం యందు ప్రాణం అని చేతన్యసూత్ర అయి వుండెను. ఆ
మీద కొన్ని దినములకు అష్ట లింగయందు చెంగయ్య గారు పూదోట వేయించి తమ మఠ
వాంయందు నిత్యపూజావినోదంబుతో వుండగా ప్రభుదేవరు వచ్చి ఆ చెంగయ్యగారిక
లింగ వరాంగం భోగించవలెనని నియమంతో అనుమిషయ్య వుండే గుడి వాకిలితీ
యించి లోకానికి పోయ్యి. అనుమిషయ్య కరంయందు వుండే లింగం తనకరస్థలము యందు
స్వామి యిచ్చి తం చేసుకొని వేదమంత్ర దీక్షా త్రయంబును తానే కలగచేసుక వుండగా అను
మిషయ్య అంగం కళలు లింగంయందు చేరి నట్టు గాక నిపించన ది జూచి అష్టి చ...

లు తెచ్చి తమ కరస్థలంయందు వుండిన లింగంయందు అర్పించుకొనెను। శ్లోకం॥ [illegible]॥
ఆచారం గురుసంబంధం। నిశ్చిత లింగమేవచ। సుజ్ఞానం జంగమశ్చైవ ప్రత్యక్షంచ ప్రసాద
కం॥ అనే ఆగమ వుక్త్యా ప్రభుదేవరు తమ అంగంయందు వుంచుక తానే నేనే గురు అ
య్యి అంగలింగం తానే, గురుశిష్యుడు తానే అయ్యి అభిన్న[illegible]వంనుంచి ఆచరిస్తూ
సిద్ధరామేశ్వరునికి ఇష్టలింగం ఆచరణీయం బోధిస్తూ, సిద్ధరామేశ్వరుడే దేవరు, ప్రభుదే
వరు కల్యాణానికి వచ్చెను। ఆ కల్యాణంయందు బసవన్న మొదలాద పురాతనులు ప్రభుదేవ
రను జూచి ఆనందిస్తూరు అనిమిషయ్యగారికి గురువు ఆయను। ఆ అనిమిషయ్యగారే అ
ల్లమ ప్రభుదేవరుకు గురువు ఆయను। ఆ అల్లమ ప్రభుదేవరే, చన్నబసవన్న మొదల
యిన సకల ప్రమథగణాలకు మహాజ్ఞాన గురువు అయను। ఈ సానుభావం వినకుం-
ట్లూ అనిమిషదేవరు స్తోత్రం చేస్తూ లింగానంద సుఖదల్లి వర్యరూ॥ [illegible]

—॥ మడివాళంయ్య మాచయ్యగారి కథావృత్తాంతం॥ —.

కొప్పరిగె అనే పురముయందు మడివాళయ్య మాచయ్యగారు రజక- యకంనుం
చి, జంగములదా సోహం చేస్తూ వుండగా, కల్యాణానికి బసవన్న మొదలైన ప్రమథగ
ణాలు మారి అని వారలో యిల్లా నిశివభక్తుక ఉత్తమమైన వారి[illegible] చేయునని భక్త
లలో జంగముల దర్శనం చెయ్యవలెనని ఉద్యుక్తులై కల్యాణానికి వస్తూవుండగా మార్గం
యందు భీమరథి [illegible] నది అడ్డగించెను। అపుడు వారి తోలుకేకుండా శివధ్యానం
చేసినంత్రట నదియు రెండుభాగాలగాపోయినందున, మడివాళంయ్య మాచయ్యగారు
నది దాటిపోతూ వుండగా అక్కడ వుండిన నరులు స్తోత్రం [illegible]స్తూ వుండిరి। అపుడు మడి
వాళంయ్య మాచయ్యగారు కల్యాణానికి వచ్చి, బసవన్న మొదలైన పురాతనుల దర్శనం చేసి అ
క్కడ తనవారుల కాయకంలో, జంగములకు అర్పిస్తూ బిజ్జలరాయలకు [illegible]

లు అర్పించి యింటి రాజు లగ్గో స్తోత్రంచేయించుక. మరివారిద్దరు అయ్యమాంబయ్యగారు శివభక్తి
ప్రతాపం మెరస్తూ వుంటిరి॥ శ్రీ శ్రీ శ్రీ - సమః —.

— ॥పాలకురికి సోమనారాధ్యులు వైష్ణవుల ఓడించిన కథ॥

పాలకురికి అనే గ్రామమందు ఇష్టరామదేవయ్య భార్య మహాదేవియు వుండగా--
తౌ మూర్తికైన పాలకురికి సోమనారాధ్యులకు కుమారు పోతదేవుల నోజ్ఞానోపదే
శం అయ్యవారి అన్న నుంచి భక్తులైన మహేశ్వరసభకు వచ్చిన మహాసాక్షంబే శీలే తు
లు ములు కంబి నేను శివలింగాచే తీవ్రతాలు మొదలైన అరువైనాలుగు శీలములు
నడిపించుమని విన్నపంచేసుక సంఘల నిరూపం నుంచి అరువైనాలుగు శీలములు శివాగ
మయుక్తంగా నడిపిస్తూ వుండగా, కళ్యాణపురం రాజు జగదేక మల్లు అనే రాజు సృష్టియం
దు - - -. వుదు. సోమనారాధ్యులకు లింగ ముద్రాంకితం అయిన భూమి యియ్యమని
చెప్పెను. అపుడు రాజు పరిశుద్ధుడైన వారైతే నదేశంయందు. ఆమతకు వష్టువారికి లింగ
ముద్ర అయిన భూమి యిచ్చి. పాలకురికి యందున్న, లింగ ముద్రం అయిన భూమియిచ్చె
ను. అపుడు సోమనారాధ్యులు శీలము ఆచరిస్తూ వుండినంత లోతాయన భక్తిదాసోహంచేసే
వార్త విని వష్టూ నా కదినంయందు వైష్ణవులు యిద్దరు వచ్చి పెద్దకుంట శాస్త్రులము, నెల్లూ
రుకు శాస్త్రులము వచ్చినాము అని పాలకురికి సోమనారాధ్యులకు చెప్పపంపించినందున
సోమనారాధ్యులు అనిరి గదా, పాలకురికి మీరు పెద్దకుంట వచ్చిరి, పెద్దకుంట్లో మీరు నెల్లూ
రికి యెక్కడ వచ్చిరి, పెద్దకుంటి శాస్త్రులు, నెల్లూరికి శాస్త్రులు మీరిద్దరు పాలకురి
కి శాస్త్రుల నుంచి పుట్టిరి గదా అని చెప్పపంపించెను. అపుడు పెద్దకుంటి, నెల్లూరికి శా
స్త్రులు వారు ఇక్కడ వారి నుంచి నేము విడిచెల వేమని. లజ్జాబడియుండలేక తమ నివాసము
లకు పోయినవారైరి. ఇక్కడ సోమనారాధ్యులు శీలసంపాదన ఆచరిస్తూ

19/4/43 వైరాగ్యమందు సుఖాన వుంటిని — శ్రీశ్రీశ్రీ —

Restored by —